## ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు


2

TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

ఆదివారం జూన్ 16,2024




సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం జూన్ 16,2024 పేజీలు :8 వెల :రూ 6/-

# జులై 15 నుంచే రైతు రుణమాఫీ,?

## అంచెలంచెలుగా పంద్రాగస్టు కల్లా పూర్తి

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

ఎలాగైనా రుణ మాఫీ చేసి తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది. జులై 15 నుంచి దశలవారీగా రుణమాఫీ చేయాలని సూచనప్రాయ నిర్ణయం తీసుకున్నారు. గడువు ముంచుకొస్తుందదంతో ఆగస్టు 15లోగా రూ. 2 లక్షల రైతు రుణమాఫీకి ప్రభుత్వం కొత్త మార్గాలను అన్వేషిస్తోంది. జులై 15 నుంచి రూ.50వేల లోపు, ఆ తర్వాత రూ. 75వేలు, రూ.లక్ష.. ఇలా పెంచుతూ బ్యాంకులకు జమ చేసే విధానాన్ని పరిశీలిస్తోంది. రైతుల్లో 70% మందికి రూ. లక్ష లోపు రుణం ఉన్నట్లు అంచనా. తొలి దశలో వీరికి మాఫీ చేసి మిగిలిన వారికి ఆగస్టు 15లోగా జమ చేయాలనే అంశంపైనా చర్చ సాగుతోంది.





**30వేల కోట్లు అవసరమని అంచనా..**

నిధుల లభ్యతపై స్పష్టత వచ్చాక అర్హుల గుర్తింపు ప్రక్రియ మొదలవుతుందట. ఇక అటు రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా పథకాలకు 2 నెలల్లో రూ. 30 వేల కోట్లు అవసరమని ప్రభుత్వ వర్గాల అంచనా. ఆగస్టులోగా ఆ మేర రుణాలు తీసుకుంటేనే స్కీమ్ ల అమలు సాధ్యమని సమాచారం. బాండ్ల విక్రయం ద్వారా అప్పు తీసుకోవాలని నిర్ణయించింది. అయితే ఏప్రిల్, మేలో రూ. 8,246 కోట్లు సేకరించగా.. మరో రూ. 2వేల కోట్లు 3 రోజుల్లో తీసుకొనుంది. ఈ ఏడాది కోటాలో మరో రూ. 30 వేల కోట్లు తీసుకునేందుకు ఆర్బీఐ అంగీకరిస్తుందా..? అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది.

మిగతా 2 పేజీలో



2

## విపత్తులపై కమాండ్

వర్షాకాలంలో చేపట్టాల్సిన చర్యలపై పోలీసు అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

# మేడిగడ్డ సలహా కేసీర్ దే

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్ణయం గత ప్రభుత్వ ముఖ్యులదే

మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించాలన్న నిర్ణయం గత ప్రభుత్వంలోని ముఖ్యులదేనని నిపుణుల కమిటీలోని కొందరు సభ్యులు న్యాయ విచారణ కమిషన్ ఎదుట చెప్పినట్లు తెలిసింది. మొదటి ఎలైన్‌మెంట్ ప్రకారం పనులు ప్రారంభించి చాలా ఖర్చుచేశారని, మార్చడం వల్ల చేసిన వ్యయం వృథాతోపాటు విద్యుత్తు వినియోగం, పెట్టుబడి పెరుగుతుందని ఈ కారణంగానే పాత ఎలైన్‌మెంట్‌కు తాము మొగ్గు చూపామని వారు కమిషన్ ముందు పేర్కొన్నట్లు సమాచారం. కాళేశ్వరంపై ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ కమిషన్ ఎదుట హైదరాబాద్‌లో శనివారం విశ్రాంత ఇంజినీర్ ఇన్ చీఫ్‌లు, చీఫ్ ఇంజినీర్లు హాజరయ్యారు. ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతల పథకంలో తుమ్మిడిహెట్టి నుంచి నీటిని మళ్లించడానికి ప్రత్యామ్నాయంగా మేడిగడ్డ నుంచి మధ్యమానేరుకు నీటిని మళ్లించడంపై ఐదుగురు విశ్రాంత ఇంజినీర్లతో గత ప్రభుత్వం కమిటీని నియమించింది. అనంతరాములు, వెంకటరామారావు, దామోదర్‌రెడ్డి, చంద్రమౌళి, శ్యాంప్రసాద్‌రెడ్డిలతో కూడిన ఈ కమిటీ తుమ్మిడిహెట్టి నుంచి నీటిని మళ్లించడానికే మొగ్గు చూపింది. ఈ నేపథ్యంలో కమిటీలోని సభ్యులను న్యాయ విచారణ కమిషన్ పిలిచింది. అమెరికా వెళ్లిన శ్యాంప్రసాద్‌రెడ్డి మినహా మిగిలిన అందరూ హాజరయ్యారు. తుమ్మిడిహెట్టి నుంచే



నీటిని మళ్లించాలని నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా మేడిగడ్డ నుంచి తీసుకొనేలా ఎందుకు మార్చినట్లు, కారణం ఏమనుకొంటున్నారని కమిటీలోని సభ్యులను జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించినట్లు తెలిసింది. బ్యారేజీలు దెబ్బతినడానికి ప్రధాన కారణం ఏంటని ప్రశ్నించగా, ఇన్వెస్టిగేషన్, డిజైన్, మిగతా 2 పేజీలో



# ఆ అర్హత మీకు లేదు



## విచారణ కాకముందే తీర్పు చెప్పేస్తారా

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మీ విచారణలో నిష్పాక్షికత కనిపించడం లేదు, ఇప్పుడు నేను మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదని స్పష్టమవుతోంది. విచారణ కమిషన్ ఛైర్మన్ బాధ్యతల నుంచి మీరే స్వచ్ఛందంగా వైదొలగాల్సిందిగా విన్నవిస్తున్నాను' అని జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఘాటుగా లేఖ రాశారు. కమిషన్ ఛైర్మన్ పదవి నుంచి జస్టిస్ నరసింహారెడ్డిని తప్పుకోవాలంటూ ఈ లేఖలో పలుమార్లు కేసీఆర్ విజ్ఞప్తి చేయడం గమనార్హం. యాదాద్రి, భద్రాద్రి విద్యుత్కేంద్రాల నిర్మాణం, ఛత్తీస్‌గఢ్ నుంచి కరెంటు కొనుగోలు నిర్ణయాలపై ఈ నెల 15లోగా వివరణ ఇవ్వాలని కమిషన్ కేసీఆర్‌కు ఇటీవల నోటీసు పంపిన సంగతి తెలిసిందే. దీనికి సమాధానంగా ఆయన 12 పేజీల్లో ఘాటైన పదజాలంతో కమిషన్ ఏర్పాటును, ఛైర్మన్ వ్యాఖ్యలను తీవ్రంగా ప్రశ్నిస్తూ లేఖ రాశారు. అందులోని

**కరెంటు సంక్షోభం ఉన్నందునే..**

'అసాధారణ పరిస్థితుల్లో కొన్ని అసాధారణ నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. తెలంగాణ ఆనాడు కరెంటు విషయంలో అసాధారణ సంక్షోభంలో ఉన్నందునే భద్రాద్రి విద్యుత్కేంద్రాన్ని సబ్ క్రిటికల్ పరిజ్ఞానంతో నిర్మించాలని నిర్ణయించాం. దేశంలో అప్పటికే 90 శాతం సబ్ క్రిటికల్ పరిజ్ఞానంతో నిర్మించిన ప్లాంట్లే ఉండగా తెలంగాణ ప్రభుత్వం ఒక్కటే ఈ పరిజ్ఞానంతో ప్లాంటు పెట్టినట్లు.. చేయరాని తప్పు ఏదో చేసినట్లు మీరు మాట్లాడిన తీరు దురుద్దేశాన్ని బయటపెట్టింది

**. మూలధన వ్యయం రూ. 400 కోట్ల తగ్గింపు**

సబ్ క్రిటికల్ పరిజ్ఞానంతో రాష్ట్రానికి ఏదో భారీ నష్టం వాటిల్లిందన్నట్లుగా మీరు చేసిన వ్యాఖ్యలు అసంబద్ధం.. అసమంజసం. కనీస పరిజ్ఞానం ఉన్న వారెవరూ వాటిని అంగీకరించరు. ఈ కారణం చేత కూడా మీరు విచారణ అర్హతను కోల్పోయినందువల్ల ఛైర్మన్ పదవి బాధ్యత నుంచి తప్పుకోవాలి. మిగతా 2 పేజీలో

# 20 జిల్లాల కలెక్టర్ల బదిలీ

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

రాష్ట్రంలో 20 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తంగా 30 మంది అధికారులకు స్థానచలనాలు జరిగాయి. ప్రస్తుతం కలెక్టర్లుగా పనిచేస్తున్న పది మందికి పోస్టింగ్‌లు ఇవ్వలేదు. త్వరలో సీనియర్ ఐఏఎస్‌లు, ఐపీఎస్‌ల బదిలీలను పెద్దఎత్తున ప్రభుత్వం చేపట్టనుంది. ఎన్నికల ప్రక్రియ ముగిసినందున పరిపాలనాపరమైన అవసరాలు, ఆయా కలెక్టర్ల పనితీరు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం బదిలీలు, నియామకాలు జరిపింది. ఎన్నికలకు ముందు కలెక్టర్లుగా నియమితులైన వారిని బదిలీ చేసి అక్కడ కొత్తవారికి అవకాశం కల్పించింది. వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి సత్యశారదకు వరంగల్ జిల్లాకు కలెక్టర్‌గా, రోడ్లుభవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి బోయి విజయేంద్రకు మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా తొలిసారి ప్రభుత్వం అవకాశం కల్పించింది. బదిలీ అయిన పది మంది కలెక్టర్లు దాసరి హరిచందన(నల్గొండ), వీపీ గౌతమ్ (ఖమ్మం), పమేలా సత్పతి(కరీంనగర్), ప్రియాంక అల (భద్రాద్రి), భవేశ్‌మిశ్ర (భూపాలపల్లి), యాస్మీన్‌బాషా (జగిత్యాల), జి.రవి (మహబూబ్‌నగర్), ఎస్.వెంకట్‌రావు , మిగతా 2 పేజీలో

# ఆగస్టు 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

రాష్ట్రంలో ఆగస్టు ఒకటో తేదీ నుంచి వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, స్థిరాస్తుల కొత్త రిజిస్ట్రేషన్ల ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువలను సవరించేందుకు ప్రభుత్వం ఇటీవల నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా క్షేత్ర స్థాయిలో విలువను అంచనా వేసేందుకు స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ కార్యాచరణ ప్రారంభించింది. పాత విలువను సవరించి కొత్త విలువను అమల్లోకి తెచ్చేందుకు ఉన్న పరిస్థితులపై అధ్యయనం చేపట్టనుంది. ఈ నెల 18న అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో ఈ శాఖ అధికారులు ప్రాథమిక సమావేశం నిర్వహించి కార్యక్రమం ప్రారంభించనున్నారు. దశల వారీగా పరిశీలన పూర్తి చేసి జులై 1న కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలను ఖరారు చేయనున్నారు. అనంతరం పలు దశల్లో పరిశీలన పూర్తి చేసి తుది మార్కెట్ విలువలను ఖరారు చేస్తారు. మండల, జిల్లా స్థాయిలోని కమిటీల పరిశీలన అనంతరం ఆగస్టు నుంచి కొత్త మార్కెట్ విలువలు



అమలు చేసేలా స్టాంపులు- రిజిస్ట్రేషన్ల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల వారీగా మార్కెట్ విలువల సవరణ సందర్భంగా అనుసరించాల్సిన మార్గదర్శకాలను శనివారం స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ జారీ చేసింది. క్షేత్రస్థాయిలో సవరించాల్సిన మార్కెట్ విలువలు వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టేలా జాగ్రత్తలు తీసుకోవాలంటూ ఈ శాఖ కమిషనర్ నవీన్‌మిత్తల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. రెవెన్యూ,

మిగతా 2 పేజీలో

# విచారణ నుంచి తప్పుకోండి

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

అసమంజసం. కనీస పరిజ్ఞానం ఉన్న వారెవరూ వాటిని అంగీకరించరు. ఈ కారణం చేత కూడా మీరు విచారణ అర్హతను కోల్పోయినందువల్ల ఛైర్మన్ పదవి బాధ్యత నుంచి తప్పుకోవాలి. ఈ పరిజ్ఞానంతో నిర్మించడం వల్ల పడే అదనపు బొగ్గు భారంపై నిర్మాణ సంస్థ బీహెచ్ఈఎల్ (భెల్)తో తెలంగాణ జెన్‌కో చర్చించి మూలధన వ్యయంలో రూ.400 కోట్లను తగ్గించింది. ఈ తగ్గింపునకు భెల్ అంగీకరించిన తరువాతే.. భద్రాద్రి ప్లాంటు పనులు ప్రారంభించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రోత్సహించడం మా పార్టీ విధానం కనుక.. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన భెల్‌కు యాదాద్రి, భద్రాద్రి పనులు నామినేషన్ పద్ధతిపై ఇచ్చాం. భద్రాద్రి ప్లాంటు నిర్మాణం ముందుగా అనుకున్నట్లు రెండేళ్లలో పూర్తికాకపోవడానికి కూడా అప్పటి రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత అన్నట్లు మీరు మాట్లాడారు. భద్రాద్రి నిర్మాణంపై జాతీయ హరిత ట్రైబ్యునల్ విధించిన స్టే ఉత్తర్వులను గానీ, కరోనా వల్ల అంతరాయాన్ని గానీ మీరు పరిగణనలోకి తీసుకోకపోవడం దురదృష్టకరం.

**ఎలాగైనా తప్పు పట్టాలనే ఆలోచన మీది**

నవరత్న కంపెనీల్లో ఒకటైన భెల్‌ను పనికిమాలిన ప్రైవేటు సంస్థ అన్నట్లు, ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయడమే తప్పన్నట్లు మీ మాటలున్నాయి. ఆనాటి మా ప్రభుత్వ నిర్ణయాన్ని ఎలాగైనా తప్పు పట్టాలనే మీ ప్రీ డిటర్‌మిన్డ్ మైండ్‌సెట్ (ముందు నిర్ణయించుకున్న మనస్తత్వం)ని ఇది సూచిస్తోంది. అందువల్ల విచారణ కమిషన్ బాధ్యతల్లో మీరు ఉండటం ఎంతమాత్రం సమంజసం కాదు. మీరు స్వచ్ఛందంగా వైదొలగాలని కోరుతున్నాను.

**రాజకీయ కక్షతోనే...**

నన్ను, అప్పటి మా ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలు చేయడానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కమిషన్ పిలుపు మేరకు జూన్ 15లోగా నా అభిప్రాయాలను సమర్పించాలని అనుకున్నాను. విచారణ అనేది ఒక పవిత్రమైన బాధ్యత. ఇరుపక్షాల మధ్య వివాదం తలెత్తినప్పుడు మధ్యవర్తిగా నిలిచి అసలు నిజాన్ని నిగ్గుతేల్చాల్సిన విధి. డాక్యుమెంటరీ సాక్ష్యాలతో బాధ్యులకు మాత్రమే నివేదిక ఇవ్వాలి. మీ వ్యవహారశైలి అలా లేదని చెప్పడానికి చింతిస్తున్నాను. గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నివేదిక ఇవ్వాలన్న అభిప్రాయంతోనే మీరు మాట్లాడుతున్నట్లు స్పష్టమవుతోంది. ఇప్పటికే తప్పు జరిగిపోయినట్లు, ఇక ఆ తప్పు వల్ల ఆర్థిక నష్టాన్ని లెక్కించడం మాత్రమే మిగిలి ఉందన్నట్లు మీ మాటలు స్పష్టం చేస్తున్నాయి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసి రిటైరైన మీ తీరు.. సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉంది. మీ విచారణలో నిష్పాక్షికత కనిపించడం లేదు.

**అభినందించాల్సిందిపోయి విమర్శలా?**

చర్చోపచర్చల అనంతరం ఛత్తీస్‌గఢ్ నుంచి తొలుత 1000 మెగావాట్లు, అనంతరం అవసరమైతే మరో 1000 మెగావాట్ల కరెంటు ఇవ్వడానికి ఆ రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. 2014 నవంబరు 3న రాయ్‌పుర్‌లో జరిగిన సమావేశంలో 1000 మెగావాట్ల కరెంటు కొనుగోలుకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ చేసుకున్నాం. కానీ అక్కడి నుంచి కరెంటు సరఫరాకు ట్రాన్స్‌మిషన్ లైన్లు లేవు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ పీజీసీఎల్ మహారాష్ట్రలోని వార్ధా నుంచి డిచ్‌పల్లి వరకూ లైన్ నిర్మాణం ప్రారంభించింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి కరెంటు రావాలంటే ప్రత్యేకంగా కారిడార్ లైన్ అవసరమని ఈ లైన్‌ను ముందుగా బుక్ చేసుకోక తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. 'అప్‌కమింగ్ (రాబోయే) మార్వా ప్రాజెక్టు' నుంచి కరెంటు సరఫరా చేస్తారని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో చేసుకున్న ఎంఓయూలోనే స్పష్టంగా ఉంది. అయినా మార్వా పవర్ ప్రాజెక్టు నుంచి విద్యుత్ కొనుగోలు వ్యవహారాన్ని తప్పుపట్టే విధంగా అది అసలు అప్పటికి లేనేలేదన్నట్లుగా మీరు మీడియాతో వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఉన్న అత్యవసర పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆనాటి మా ప్రభుత్వం చేపట్టిన చర్యలను అభినందించాల్సింది పోయి మీరు విమర్శలు చేయడం దురదృష్టకరం.

**తక్కువ ధరకే కొంటే తప్పు పడతారా?**

కరెంటు కొనుగోలును తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ఈఆర్‌సీలు ఆమోదించాయి. కానీ అలా ఆమోదించే అధికారం కేంద్ర ఈఆర్‌సీకే ఉందని, ఇందులో ఏదో తప్పు జరిగిందనే భావన కలిగేలా మీరు వ్యాఖ్యానించారు. విద్యుత్ చట్టం సెక్షన్ 64(5) ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య విద్యుత్ క్రయవిక్రయాలపై నిర్ణయాధికారం కేవలం ఆ రాష్ట్రాల ఈఆర్‌సీలకే ఉంది. చట్టాల్లో ఉన్న ఈ అంశాలను కూడా మీరు పరిగణనలోకి తీసుకోకుండా వ్యాఖ్యలు చేయడం విచారకరం. దీన్నిబట్టి చూస్తే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి విద్యుత్ కొనుగోలు వ్యవహారంపై విచారణార్హతను మీరు కోల్పోయినట్లు స్పష్టమవుతోంది. అందుకే మీరు ఆ బాధ్యతల నుంచి విరమించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఛత్తీస్‌గఢ్ నుంచి కరెంటు కొనుగోలుకు తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న 2014లోనే.. తమిళనాడు టెండర్ విధానంలో యూనిట్ రూ.4.94కి, కర్ణాటక రూ.4.33కి కరెంటు కొనుగోలు ఒప్పందాలు చేసుకున్నాయి. కానీ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి యూనిట్ రూ.3.90కే తెలంగాణ కోసం మేం కరెంటు కొంటే ఎక్కువ వ్యయం ఎలా అవుతుంది? తెలంగాణ ఎక్కువ ధరను చెల్లించాల్సి వచ్చిందని మీరు ఎలా వ్యాఖ్యానిస్తారు? ఈ దృష్ట్యా కూడా మీరు ఈ వ్యవహారంపై విచారణ జరిపే అర్హతను కోల్పోయారు. స్వచ్ఛందంగా విచారణను విరమించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

**అవన్నీ గనులకు దూరంగానే ఉన్నాయి..**

గనులు దూరంగా ఉన్నందున దామరచర్లకు బొగ్గు రవాణా వ్యయం పెరుగుతుందని అనుకుంటే మరి గతంలో రాయలసీమలోని ముద్దనూరు ప్లాంటును గనులకు దూరంగా 580 కిలోమీటర్ల దూరంలో ఎందుకు నిర్మించారు? తాల్చేరు గనులకు 800 కి.మీ. దూరంలోని విజయవాడలో థర్మల్‌ప్లాంటును ఎందుకు నిర్మించారు? హరియాణా, కర్ణాటక, తమిళనాడుల్లో కూడా ఇలాగే గనులకు దూరంగా నిర్మించారు. కరెంటు సరఫరా నష్టాలను తగ్గించడం, పంపిణీ, ఆర్థికాభివృద్ధి వంటి అనేక అంశాలను ప్రధాన ప్రాతిపదికలుగా తీసుకుని థర్మల్ ప్లాంటు నిర్మాణానికి స్థలం ఎంపిక చేస్తారనే వాస్తవాన్ని మీరు విస్మరించడం ఎంతో దురదృష్టకరం. యాదాద్రి ప్రాజెక్టు సకాలంలో పూర్తికాలేదని మీరు చెప్పడం అసమంజసం. వాస్తవాలకు విరుద్ధంగా పనులు కానే కాలేదన్నట్లుగా దురుద్దేశం ఆపాదించే విధంగా మీరు నిందలు వేశారు. జ్యుడిషియల్ కమిషన్ విచారణ టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో దీని గురించి ప్రస్తావన లేనప్పటికీ మీరు మాట్లాడటం మీ పరిధి దాటి వ్యవహరించడమే కాదు.. గత ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే మీ ధోరణికి కూడా నిదర్శనం. అందువల్ల విచారణ కమిషన్ ఛైర్మన్ బాధ్యతల్లో మీరు ఉండటం ఎంతమాత్రం సమంజసం కాదు, స్వచ్ఛందంగా విరమించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను' అని కేసీఆర్ లేఖలో తెలిపారు.

**ఈఆర్‌సీ ఆమోదంతోనే ఛత్తీస్‌గఢ్ కరెంటు కొనుగోలు**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి కరెంటు కొనుగోలుపై అప్పటి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ) విచారణ సందర్భంగా.. నాడు తెలుగుదేశం ఎమ్మెల్యేగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి అభ్యంతరాలు తెలిపారు. వాటిని పరిగణనలోకి తీసుకున్న తరువాతే ఛత్తీస్‌గఢ్ నుంచి కరెంటు కొనుగోలుకు ఈఆర్‌సీ ఆమోదం తెలిపింది. ఈఆర్‌సీ నిర్ణయాలపై అభ్యంతరాలుంటే అప్పుడే విద్యుత్ అప్పిలేట్ ట్రైబ్యునల్ (ఆప్టెల్)కు, దానిపై సుప్రీంకోర్టును కూడా సంప్రదించే స్వేచ్ఛను విద్యుత్ చట్టం రేవంత్‌రెడ్డికి కల్పించింది. కానీ ఆయన ఆనాడు ఎలాంటి అప్పీలుకు వెళ్లిన దాఖలాలు లేవు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన రాజకీయ మార్పుల నేపథ్యంలో సీఎంగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్‌రెడ్డి.. గత భారాస ప్రభుత్వానికి దురుద్దేశాలను ఆపాదిస్తూ శాసనసభలో శ్వేతపత్రాలను విడుదల చేసి వాటిపై చర్చోపచర్చలు కూడా చేశారు. ఈఆర్‌సీ గతంలో ఇచ్చిన తీర్పులపై విచారణ కమిషన్లు వేయకూడదన్న కనీస ఇంగిత జ్ఞానాన్ని కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కోల్పోయి మీ ఆధ్వర్యంలో విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. గతంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన మీరు.. ఈఆర్‌సీ తీర్పులపై విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమని ప్రభుత్వానికి సూచించకుండా కమిషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడం విచారకరం. తరువాత చట్టవిరుద్ధంగా విచారణ ప్రారంభించి అనేక విషయాలను సమగ్రంగా పరిశీలించకుండానే పలు అంశాలపై అసంబద్ధమైన వ్యాఖ్యలు చేశారు.

**విచక్షణతోనే 'యాదాద్రి' స్థల నిర్ణయం**

యాదాద్రి ప్లాంటును నల్గొండ జిల్లా దామరచర్లలోనే నిర్మించాలన్న నిర్ణయం, నిర్మాణ స్థలం ఎంపిక రాష్ట్ర ప్రభుత్వ విచక్షణకు సంబంధించిన విషయాలు. అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్న తరువాత ప్రభుత్వం ఇలాంటి విషయాల్లో స్థలాన్ని ఎంపిక చేస్తుంది. అప్పటికి విద్యుత్కేంద్రాలన్నీ ఉత్తర తెలంగాణలో గోదావరి ఒడ్డునే ఉన్నాయి. కానీ దక్షిణ తెలంగాణలో ఏమీ లేవు. విద్యుత్ ప్లాంటు నిర్మాణం వల్ల ఒక ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని ఉద్దేశపూర్వకంగానే దామరచర్లను ఎంపిక చేశాం. బొగ్గు కొరత ఏర్పడితే విద్యుత్ సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉంది. బొగ్గు గనుల కేటాయింపుల్లో కేంద్రం వివక్ష చూపుతున్న సందర్భాలను ఇటీవల గమనిస్తున్నాం. ఈ నేపథ్యంలోనే వ్యూహాత్మకంగా దామరచర్లను ఎంపిక చేశాం. దానికి సమీపంలో కృష్ణపట్నం, మచిలీపట్నం ఓడరేవులున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ఈ ఓడరేవుల నుంచి విదేశీ బొగ్గును దిగుమతి చేసుకునే అవకాశం ఉంది. ఈ ప్లాంటు నుంచి పెద్దఎత్తున బూడిద (ఫ్లైయాష్) వెలువడుతుంది. దీన్ని వాడుకునే సిమెంటు పరిశ్రమలు దామరచర్ల సమీపంలోనే ఎక్కువగా ఉన్నాయి. ఈ బూడిదను వినియోగించుకుంటామని సిమెంటు పరిశ్రమలు లిఖితపూర్వక హామీ కూడా ఇచ్చాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అన్ని అనుమతులుపొందిన తరువాతే భద్రాద్రి ప్లాంటును సబ్ క్రిటికల్ పరిజ్ఞానంతో నిర్మించాం. ఈ సంగతిని మీరు విస్మరించడమే కాకుండా.. అప్పటి మా ప్రభుత్వం ఏదో తప్పు చేసిందనేలా వ్యాఖ్యలు చేసి దురుద్దేశాలను ఆపాదించారు. అందువల్ల మీరు విచారణ అర్హతను కోల్పోయారు. మీ బాధ్యతల నుంచి విరమించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

యాదాద్రి విద్యుత్ ప్లాంటు నిర్మాణ బాధ్యతలు భెల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థకు నామినేషన్‌పై అప్పగించడం చట్టబద్ధమే. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, రాష్ట్రాల జెన్‌కోలు, చివరికి ప్రైవేటు సంస్థలు కూడా నామినేషన్‌పై భెల్‌కు పనులు అప్పగించిన జాబితాను కూడా మీకు పంపిస్తున్నాను. ఇవేమీ పరిశీలించకుండా ఒక్క తెలంగాణ ప్రభుత్వమే నామినేష
న్‌పై పనులు అప్పగించినట్లు మీరు మాట్లాడారు.

# జులై 15 నుంచే రైతు రుణమాఫీ,?

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

**రుణమాఫీ కోసం ప్రభుత్వ భూములు కుదువ**

రైతుల రుణమాఫీ అమలు కోసం వృథాగా ఉన్న ప్రభుత్వ భూములను బ్యాంకుల్లో కుదువపెట్టి లోన్లు తీసుకోవాలని భావిస్తున్నది. ఇట్లయితే రైతుల పంట రుణాలన్నీ ఒకేసారి మాఫీ చేయొచ్చని, ఆర్థిక పరిస్థితి మెరుగుపడగానే తనఖాపెట్టిన భూములను మెల్లమెల్లగా విడిపించుకోవచ్చని ఆలోచన చేస్తున్నది. ఈ మేరకు రంగారెడ్డి, మేడ్చల్?మల్కాజిగిరి జిల్లాల్లో 760 ఎకరాలను ప్రభుత్వం గుర్తించింది. వీటి విలువ దాదాపు రూ.48 వేల కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వీటిలో కొన్ని భూములను బ్యాంకుల్లో తనఖా పెట్టడం ద్వారా కనీసం రూ.15 వేల కోట్ల నుంచి రూ.20 వేల కోట్ల వరకు ఏకకాలంలో సమకూర్చుకోవాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆర్బీఐ గవర్నర్?తో ఉన్నతాధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు.

**సీఎం ముందు పలు ప్రతిపాదనలు..**

ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 15వ తేదీలోగా రూ.2 లక్షల లోపు క్రాప్ లోన్లు మాఫీ చేస్తామని సీఎం రేవంత్?రెడ్డి హామీ ఇచ్చారు. ఈ క్రమంలో నిధుల సర్దుబాటు కోసం అన్ని మార్గాలను సర్కార్ అన్వేషిస్తున్నది. ఆర్థిక శాఖ ఇప్పటికే పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్ రెడ్డి ముందుంచింది. ప్రత్యేక కార్పొరేషన్? ఏర్పాటు చేసి దానికి ప్రభుత్వం గ్యారంటీగా ఉండి క్రాప్?లోన్ల మాఫీకి అవసరమైన మొత్తాన్ని రుణంగా తీసుకోవాలని మొదట భావించారు. కానీ ఈ అప్పును అదే కార్పొరేషన్? నుంచి తిరిగి చెల్లిస్తే సమస్య లేదని, లేదంటే ఎఫ్ఆర్?బీఎం పరిధిలోకి తీసుకురావాల్సి ఉంటుందని ప్రభుత్వానికి ఆర్బీఐ స్పష్టం చేసింది. దీంతో ప్రభుత్వ భూములను బ్యాంకుల వద్ద తనఖాపెట్టి పెద్ద మొత్తంలో రుణాలను తీసుకోవాలని అధికారులు రెండో ప్రతిపాదనను సీఎం రేవంత్ ముందుంచారు.

**ఎఫ్ఆర్ బీఎం పరిధిలోనే.. : సీఎం దృష్టికి అధికారులు**

ఆర్బీఐలో కొన్ని నిబంధనల కారణంగా భూములను తాకట్టు పెట్టినా కూడా ఎఫ్ఆర్?బీఎం పరిధిలోకి వచ్చే ప్రమాదం ఉందని పలువురు ఆఫీసర్లు సీఎం రేవంత్?దృష్టికి తెచ్చారు. దీంతో ప్రభుత్వ భూములను తనఖా పెట్టినా ఎఫ్ఆర్?బీఎం పరిధిలోకి రాకుండా ఏం చేయాలనే దానిపై కసరత్తు చేయాలని అధికారులకు సూచించగా, ఆయా భూములను లీజుకు ఇవ్వడం ద్వారా వచ్చే ఆదాయంతో అప్పులు తీర్చుకునేలా ప్రపోజల్స్?రెడీ చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం టీజీఐఐసీ దగ్గరున్న భూముల్లో గతంలో ఎకరా రూ.60 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు పలికిన ల్యాండ్స్?ఉన్నాయి. ఆ రేటుకు అనుగుణంగా దాదాపు 200 నుంచి 300 ఎకరాలు వివిధ బ్యాంకుల్లో తనఖా పెట్టడం ద్వారా సుమారు రూ.20 వేల కోట్లు సమకూర్చుకోవాలని రేవంత్ సర్కారు భావిస్తోంది.

# ఓఆర్ఆర్ యూనిట్‌గా విపత్తు నిర్వహణ




**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబు, పొంగులేటి, ఉత్తమ్‌లకు కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరును వివరిస్తున్న హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి

ఔటర్ రింగ్ రోడ్డుకు లోపల ఉన్న నగరాన్ని ఓ యూనిట్‌గా తీసుకొని విపత్తు నిర్వహణ వ్యవస్థను పటిష్ఠంగా రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. శనివారం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సీఎం సందర్శించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. ఓఆర్‌ఆర్‌పై ఉన్న సీసీ కెమెరాలన్నింటినీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇక్కట్లు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎఫ్ఎం రేడియో ద్వారా ట్రాఫిక్ అలర్ట్‌లు చెబుతూ ప్రజలను అప్రమత్తం చేసే ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన మేరకు హోంగార్డుల నియామకాలు చేపట్టాలని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో వరద తీవ్రత ఎక్కువగా ఉండే 141 ప్రాంతాలను ఇప్పటికే గుర్తించామని పోలీసు అధికారులు వెల్లడించారు. వరద నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టినట్లు వివరించారు. రోడ్లపై నీరు నిలవకుండా వాటర్ హార్వెస్ట్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు సీఎంకు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ రవిగుప్తా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ ఉన్నారు.

# మహిళా స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది రూ. 20 వేల కోట్ల రుణాలు..మంత్రి సీతక్క వెల్లడి

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

మహిళా స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20 వేల కోట్ల రుణాలు అందించాలన్న లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) తెలిపారు. గత ఏడాది కేవలం 15,400 కోట్ల రుణాలు ఇచ్చారని వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సర రుణ ప్రణాళికను సీతక్క శనివారం విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఒకప్పుడు మహిళా సంఘాలకు రూ. పది వేల లోన్ ఇవ్వాలంటేనే బ్యాంకులు భయపడేవన్నారు. ఇప్పుడు మహిళా సంఘాలకు రూ. 20 లక్షల వరకు రుణాలు అందుతున్నాయన్నారు. సంఘాలు



అక్షర విజేత NEWS

SUBSCRIBE ENABLE NOTIFICATION

విజేత

ఆదివారం జూన్ 16,2024

హైదరాబాద్

## సెంట్రల్ లైటింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

**పనులు చేపట్టకపోతే పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తాం**

**బీజేపీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్**



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి మున్సిపాలిటి పరిధిలో ప్రభుత్వం చెపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని బీజేపి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ అధ్వర్యంలో చొప్పదండి మున్సిపల్ కమిషనరకి వినతి పత్రం ఇచ్చారు. తర్వాత ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అట్టహాసంగా రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి కొంతమేర పని పూర్తి చేసి దాదాపు పని నిలిచి పోయి మూడు నెలల సమయం గడిచి పోయిందని. ఈ సెంట్రల్ లైటింగ్ పనులు గత ప్రభుత్వం హయంలో రెండు సంవత్సరాల క్రితం మేర మొదలు పెట్టి మధ్యలోనే నిలిపి వేయడం వలన పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని. బారీ వెహికిల్స్ వెళ్లలేక బండ్లపై వెళ్లేవారికి కూడా చాలా ఇబ్బందిగా మారి మరియు ప్రమాదాలు కూడా జరగుతున్నవని. ఉన్న రోడ్డులో మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయడం వలన పట్టణ ప్రజలు ఇబ్బంది పడి క్రాస్ చేసేటప్పుడు ప్రమాదాలకు గురి అవుతున్నారనీ. ఇలా చేయడం వలన రోడ్డు ఇరుకుగా మారిపోయిందని. రానున్న వర్షాకాలంలో కూడా రహదారి బురదమయంగా మారి వాహానాలు పోవడానికి చాలా ఇబ్బందిగా ఉంటుంది. ప్రస్తుతం పనులు నిలిపివేయడంతో పట్టణ ప్రజలు రోడ్డు విస్తరణ పనులు ఎందుకు చెపట్టారని పట్టణ ప్రజలు వాపోతున్నారు. కావున వెంటనే స్పందించి రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించి ప్రయణానికి అనుకూలంగా మార్చగలరని అదేవిధంగా డివైడర్ల ప్రారంభంలో 300 మీటర్ల దూరం నుండి రోడ్డు మౌంటెడు రేడియం ఇండికేటర్లు, ప్లాస్టికన్ స్టిక్కు తరహా రోడ్డు డివైడరసీ ఏర్పాటు చేయించి ప్రమాదాలను నివరించగలరని, వెంటనే సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయకపోతే రానున్న రోజుల్లో పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధానకార్యదర్శి చిల్ల శ్రావణ్, అనుమాండ్ల రాజశేఖర్, తాడురి శివకృష్ణ, వడ్లురి సుధాకర్, జిట్ట కుమార్, గుండేటి శివ,స్వర్గం కళ్యాణ్, కొత్త అఖిల్, పొన్నాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలు నాగరత్నమ్మకు సన్మానం...



అక్షర విజేత:మరికల్/ ధన్వాడ
మరికల్ :నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలుర) గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలుగా బాధ్యతలు స్వీకరించిన నాగరత్నమ్మకు మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో శుక్రవారం శాలువాతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరికల్ యువక మండలి అధ్యక్షులు పెంట మీది రవికిరణ్, పాఠశాల ఉపాధ్యాయులు ,యువక మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు, అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం పాఠశాలకు నూతనంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మీర్జా కలీముల్ల, భూత్పూర్ యుపిఎస్ ఉర్దూ మీడియం పాఠశాల నుండి ఇక్కడికి రావడం జరిగింది, శుక్రవారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

## బలవంతంగా స్కూల్స్ బంద్ చేస్తే కఠిన చర్యలు తప్పవు



అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేటలో జిల్లాలో ఉన్న వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ఎవరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకొని బలవంతంగా స్కూల్స్ బంద్ చేయించడం స్కూల్లో వద్దకు వెళ్లి పిల్లలకు ఇబ్బంది కలిగించడం వంటి కార్యక్రమాలు నిర్వహించకూడదు. స్కూల్ పిల్లల తరఫున ఏవైనా సమస్యలు ఉంటే విద్యార్థి సంఘాల నాయకులు, డిఇఓ లేదా, సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులకు, లేదా కలెక్టర్ ను కలసి రిప్రజెంటేషన్ ఇవ్వాలని వారు ఆ సమస్యలపై స్కూల్లో యాజమాన్యాలతో మాట్లాడి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు చట్టాన్ని చేతిలోకి తీసుకొని స్కూల్లో ముందు ధర్నాలు రాస్తారోకోలు చేసి స్కూల్ పిల్లలకు ఇబ్బంది కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్., ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న నిర్వాహకులు

**ఆందోళన చెందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు**

**పట్టించుకోని విద్యాశాఖ అధికారులు**




అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో పాఠశాలలు ప్రారంభం కావడంతో ప్రైవేట్ స్కూళ్ల ఫీ'జులుం మొదలైంది. నిబంధన లకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతు న్నారు. ఇదేమని ప్రశ్నించినా పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రైవేట్ పాఠశాల ఫీజుల దోపిడీపై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం గమనార్హం. మండలంలో నీప్రైవేట్, స్కూళ్లలో 2024%-%25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఈ టెక్నో, ఈ స్మార్ట్, టెక్నో రకరకాల పేర్లతో స్కూళ్లను నడిపిస్తున్న యాజమాన్యాలు చాలారోజుల నుంచే అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగిస్తున్నాయి. వీరు డొనేషన్ల పేరుతో తల్లిదండ్రుల నుంచి పెద్ద మొత్తంలో ముక్కు పిండి వసూలు చేస్తున్నాయి. పిల్లలకు మంచి చదువు చదివించాలనే తల్లిదండ్రుల ఆశను ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నాయి. ఈ దుస్థితి బిచ్కుంద మండలంలో కొన్ని అనుమతి లేని స్కూల్ లలో కనిపిస్తుంది. ఒకటో తరగతి విద్యార్థికి ట్యూషన్, అడ్మిషన్ఫీజులతో కలిపి రూ. 30 నుండి35వేలు తీసుకుంటున్నారు. ఈ ఫీజు వసూల్ ఏ నిబంధనలకు లోబడి తీసుకుంటున్నారని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తే సమాధానం లేదు.ప్రైవేట్, స్కూళ్లు ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. తనిఖీలకు వచ్చిన అధికారులను మచ్చిక చేసుకుని తమ వ్యవహారాలు చక్కబెడుతున్నారు. రెగ్యూలేషన్ ఆఫ్ అడ్మిషన్స్ అండ్ ప్రొహిబిషన్ ఆఫ్ క్యాపిటేషన్ ఫీజు యాక్ట్ 1983 నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. కేవలం నర్సరీ నుంచి ఒకటో తరగతికే రూ. వేళల్లో అడ్మిషన్ ఫీజులు వసూల్ చేస్తున్నారు. అంతేగాక స్కూల్ యూనిఫాం, పుస్తకాలు, ముడిపెట్టి ముందుగానే అడ్మిషన్లు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విధంగా బిచ్కుంద మండలంలో అనుమతి లేని స్కూల ల్లో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ఏ నిబంధనల ప్రకారం అడ్మిషన్ ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రశ్నిస్తే సమాధానం లేదని విద్యార్థి సంఘాలు పేర్కొంటున్నాయి.

### ప్రైవేట్ స్కూళ్లకు అధికారుల వత్తాసు

విద్యాహక్కు చట్టంలోని 1983 యాక్టు ప్రకారం ఎలాంటి అడ్మీషన్లు ఫీజు తీసుకోరాదని రాజ్యంగం చెబుతుందని పలు విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. కానీ విద్యాశాఖ అధికారులతో ప్రైవేట్, స్కూళ్ల యాజమాన్యాలు కుమ్మక్కై నిబంధనలకు నీళ్లు వదిలేస్తున్నారు. ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించడం లేదని విద్యార్థి నాయకులు పేర్కొంటున్నారు. బిచ్కుంద మండలం లోని అనుమతి లేని స్కూల్లో యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా ఆడ్మీషన్ ఫీజులు వసూళ్లు చేస్తుందని విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసి నెల రోజులైనా స్పందన లేదని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## వాహన దారులు 3 నెలలకు ఒకసారి పన్ను చెల్లించాలి

**స్కూల్ బస్సులకు ఫిట్నెస్ చేయించుకోవాలి**

**జిల్లా రవాణ శాఖ అధికారి వెంకట్ రెడ్డి**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
రవాణ వాహనదారులు 3 నెలలకు ఒకసారి పన్ను చెల్లించాలని వికారాబాద్ జిల్లా రవాణ శాఖ అధికారి వెంకట్ రెడ్డి అన్నారు. జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, రవాణ వాహనదారులు మూడు నెలలకోసారి పన్ను చెల్లించాలని, పన్ను చెల్లించని పక్షంలో వారికి 200 శాతం పెనాల్టీ పడే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సకాలంలో పన్ను చెల్లించి రవాణా శాఖ అధికారులకు సహకరించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఎఫ్ ఓ ఎల్ ఐ ఓ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని 17 రకాల ఆన్లైన్ సేవలను ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఫోన్ నంబర్ను అప్డేట్ చేయించుకోవాలని పేర్కొన్నారు. స్కూల్ బస్సు యజమాన్యాలు ఫిట్నెస్ చేయించుకోవాలని, ఫిట్నెస్ చేయించుకొని పక్షంలో బస్సులను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లావ్యాప్తంగా పాఠశాల బస్సులకు 80 శాతం వరకు ఫిట్నెస్ చేయించుకున్నారని, మిగిలి ఉన్న 20 శాతం బస్సులను వెంటనే ఫిట్నెస్ చేయించుకోవాలని అన్నారు. ఎవరికైనా సందేహాలు ఉంటే 9848 52 844 1 నంబర్ ను సంప్రదించాలని అన్నారు.

## ప్రభుత్వ విద్య తోనే...మీ పిల్లలకు బంగారు భవిష్యత్తు..ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నసరిత

**- జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ...**

**- మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్...**



అక్షర విజేత/ గద్వాల్
గద్వాల పట్టణంలోని 16వ వార్డ్ లోని ప్రభుత్వ అభ్యాసన ఉన్నత పాఠశాల నందు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యా దినోత్సవం ప్రోగ్రాం లో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...మరియు.. మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు..ముందుగా సరస్వతి,జయశంకర్ చిత్రపటాన్నికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి ప్రారంభించారు...అనంతరం జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ..మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ మాట్లాడుతూ మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి,మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేసుకోవాలని సరితమ్మ పిలుపునిచ్చారు..గత ప్రభుత్వం విద్య పట్ల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ విద్యకు దూరమౌతున్న సందర్భం తెలంగాణ రాష్ట్రములో ఏర్పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదట ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తు ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న 10వ తరగతి విద్యార్థులకు 10/10 పాయింట్లు సాధించిన విద్యార్థులకు సిఎం రేవంత్ రెడ్డి గారు ప్రత్యేకంగా కలిసి సన్మానించి ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యత కల్పించిన ఘనత సిఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని, ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన, క్వాలిఫైడ్ టీచర్లచే విద్యాబోధన తో పాటు ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు ఉచితంగా చదువు,పుస్తకాలు, మధ్యాహ్న భోజనంతో నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు... అనంతరం 2023-24 సంవత్సరం పదవ తరగతిలో 9 పాయింట్లుకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువా, మెమోటో లతో అభినందించారు... కార్యక్రమంలో కౌన్సిలర్లు అనిత శ్రీనివాస్ రెడ్డి,డిటిడిసి అనిత నర్సింహులు,మహేష్, టి.శ్రీనివాసులు,మహ్మద్ ఇసాక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్లు ఎల్లప్ప,తుమ్మల నర్సింహులు, నాగ శంకర్, భాస్కర్ యాదవ్,బంగీ సుదర్శన్,గోవింద్,కొత్త గణేష్,జమ్మిచేడు రాము, మోహన్ యాదవ్,ఎస్పీ దేవరాజు, షాష,రాము యాదవ్,పరుశ, పాఠశాల హెడ్ మాస్టర్ వెంకట నర్సయ్య తదితరులు ఉన్నారు

## వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా ప్రతీక్ జైన్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా ప్రతీక్ జైన్ నియమితులయ్యారు. ఐ టి డి ఏ భద్రాచలం పీ వో గా పనిచేస్తున్న ప్రతీక్ జైన్ ను వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా గత ఏడాదిన్నరగా పనిచేస్తున్న నారాయణరెడ్డిని నల్గొండ జిల్లా కలెక్టర్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా పనిచేస్తున్న రాహుల్ శర్మ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గా నియమితులయ్యారు.

## మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలి



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని కాటపల్లి గ్రామంలో జరిగినటువంటి ఘటనకు వ్యతిరేకంగా శనివారం అసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు దహేగాం మండలంకు చెందిన ఏల్కరి మహేష్ కూతురు ఆరు సంవత్సరాల పసిపాపను అత్యాచారం చేసి హత్య చేసినటువంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని అసిఫాబాద్ కు పిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో కొమురం భీమ్ జిల్లా అధ్యక్షుడు బోతుపెల్లి జైరాం తదితరులు పాల్గోన్నారు

## కెరమెరి ఘాట్ రోడ్డులో కారు బస్సు ఢీ





అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
ఆర్టీసీ బస్సు కారు ఢీకొన్న ఘటన కొమురం భీం జిల్లా కెరమెరి ఘాట్ వద్ద చోటుచేసుకుంది ఆదిలాబాద్ నుంచి ఆసిఫాబాద్ వెళ్లే ఘాట్ రోడ్డుపై శనివారం ఎదురెదురుగా వస్తున్న కారు బస్సు ఢీకొన్నాయి ఘాట్ రోడ్డు పక్కన లోయ ఉండటంతో బస్సులోని ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు అయితే ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు కాగా కొద్దిసేపు ఘాట్ రోడ్డుపై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది

## పౌల్ట్రీ లోన్ చెక్కును అందజేసిన పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం



అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామయంపేట మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం దంతేపల్లి తండకు చెందిన మెగావత్ చందర్ అనే రైతు పౌల్ట్రీ ఫామ్ ఏర్పాటుకు నిమిత్తం మంజూరైన రూపాయలు. 7.12.500. చెక్కును పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం. సీఈఓ పుట్టి నరసింహులు. శ్రీనివాస్చేతుల మీదుగా అందజేశారు. రైతులకు ఆర్థిక అభివృద్ధి కోసం ప్రాథమిక వ్యవసాయ సంఘం ద్వారా దీర్ఘకాలిక రుణం మంజూరు చేస్తామని వారు తెలిపారు



## ఫోక్సో కేసులో నిందితురాలైన మహిళను అరెస్టు చేసిన సిద్దిపేట టూ టౌన్ పోలీసులు



అక్షర విజేత సిద్దిపేట
టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ కేసు వివరాలు తెలియపరుస్తూ సోలంకి గైక్వాడ్ రాధ భర్త విజయ్, వయసు 27 సంవత్సరములు, భర్త పిల్లలతో కలిసి సిద్దిపేట పట్టణం హనుమాన్ నగర్ లో గత మూడు సంవత్సరాల క్రితం ఒక ఇంట్లో అద్దెకు ఉంటూ ఆ ఇంటి యజమాని కొడుకు అయినా గోవిందారం కిషోర్ తండ్రి మహేష్, వయస్సు 16 సంవత్సరాల మైనర్ బాలుని తన మాయ మాటలతో లోబరుచుకుని ఆ బాలునితో బలవంతంగా శారీరకంగా కలిసేది, కొన్ని రోజులు గడిచిన తర్వాత ఆ బాలునితో ఎక్కడికైనా వెళ్ళిపోవాలని ఉద్దేశంతో అతన్ని బలవంతంగా ఒప్పించి సదరు నిందితురాలు బాలుడి ఇంట్లో ఉన్న డబ్బులు బంగారము బాలుడితో తెప్పించుకొని తన భర్త పిల్లలను ఇక్కడనే వదిలేసి బాలున్ని తీసుకొని చెన్నై వెళ్ళింది. ఆ బాలుని తల్లి తన కొడుకు కనిపించడం లేదని పై నిందితురాలపై అనుమానం ఉన్నదని దరఖాస్తు ఇవ్వగా సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. కేసు పరిశోధనలో భాగంగా టెక్నాలజీ ద్వారా సదరు మహిళ నిందితురాలు చెన్నైలో ఉన్నట్లు తెలిసింది. ఎలాగైనా పోలీసులు పట్టుకుంటారని తేదీ: జూన్11-06 రోజున ఆ బాలుని సిద్దిపేటలో వదిలివేయగా తన ఇంటికి చేరుకున్నాడు. సదరు బాలుడిని తన తల్లి పోలీస్ స్టేషన్కు తీసుకుని రాగా బాలుని ఏమి జరిగిందని విచారించగా చెన్నైలో ఒక రూమ్ కిరాయికి తీసుకొని అక్కడే తనను ఉంచి సదరు మహిళా బలవంతంగా శారీరకంగా కలవమని ఇబ్బంది పెట్టగా కలుసుకునే వారిని అని తెలిపినాడు. బాలుని వెంట తీసుకొని వెళ్ళిన డబ్బులు ఖర్చయిన తర్వాత తీసుకొని వెళ్ళిన బంగారాన్ని చెన్నైలో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మగా వచ్చిన డబ్బులు కూడా జల్సాలకు ఖర్చు అయినాయి పై నిందితురాలు మహిళను పట్టుకొని పోక్సో కేసులో అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్కు పంపించడం జరిగిందని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సబ్ స్టేషన్ పనులు పూర్తి.... అయినా అందని విద్యుత్....

### ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

### ఎమ్మెల్యే స్పందించి సకాలంలో పనులు పూర్తి చేయాలన్న గ్రామస్థులు...

### కొందరి వల్ల గ్రామస్థులందరికి నష్టం వాటిల్లుతుంది





అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి
అంగట్లో అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అన్న చందంగా మారింది పెద్ద ఎక్లారా గ్రామస్థుల పరిస్థితి.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన విద్యుత్ సబ్టేషన్ పనులు త్వరిత గతిన పూర్తి కాకపోగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హాయం లోనైనా పూర్తవుతుందని గ్రామస్తులు,రైతులు పెద్ద ఎత్తున ఆశలు పెట్టుకున్నారు. సబ్ స్టేషన్ పనులు పూర్తికావస్తున్న తరుణం లో కొందరు రైతులు తమ పొలాల్లో స్థంబాలు పాతడం వల్ల తమకు నష్టం కలుగుతుందని పనులను నిలిపివేసినట్టు గ్రామస్థులు తెలిపారు.కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం పెద్ద ఎక్లారా గ్రామ రైతులు,గ్రామస్తులు ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న విద్యుత్ సబ్టేషన్ గురించి విద్యుత్ శాఖ అధికారులు అన్ని విధాలుగా సహకరిస్తునప్పటికి, విద్యుత్ స్థంబాల విషయంలో కొందరు రైతులు తమ పొలాల్లో స్థంబాలు ఏర్పాటు చేస్తే తమ పంట పొలాలకు నష్టం జరుగుతుందని అభ్యంతరం తెలియజేసి పనులను జరగనివ్వకుండా ఆపివేసినట్టు గ్రామస్థులు తెలిపారు . కొంత మందికి ఇబ్బంది కలుగుతుందని మొత్తం గ్రామస్తులకు ఇబ్బంది కలిగించడం భావ్యం కాదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంలో ఎమ్మెల్యే స్పందించి గ్రామస్థుల చిరకాల స్వప్నమైనటువంటి సబ్ స్టేషన్ పనులు త్వరిత గతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రజలు గ్రామస్తులు వేడుకుంటున్నారు. సబ్టేషన్ రావడమే ముఖ్యం అనుకుంటే గత ప్రభుత్వ నాయకులు అలసత్వం చేయడం వల్ల పనులు త్వరిత గతిన పూర్తి చేయలేక పోయారు. వెంటనే దీనిపైన ఎమ్మెల్యే, విద్యుత్ శాఖ స్పందించి తక్షణమే చర్యలు తీసుకొని పనులు పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.
ఫోటో రైటప్: ఒకరిద్దరికి ఇబ్బంది కలుగుతుందని మొత్తం గ్రామస్తులకు ఇబ్బంది కలిగించడం భావ్యం కాదు.ఎంతో కష్టపడి సబ్ స్టేషన్ ను సాధించుకున్నాం.కలిసి కట్టుగా ముందుకు సాగుదాం. విద్యుత్ అధికారులు తక్షణమే పనులను పున ప్రారంభించాలని కోరుతున్నాము - పండిత్ రావు పటేల్, పెద్ద ఎక్లారా గ్రామస్థులు.

## సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు



అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఏ )నుండి (ఎఫ్ ) మరియు 22 (2) (ఏ ) %ఒ% ( బి), %ఒ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నో 9 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం జూన్ 17తారీకు ఉదయం 6:00 నుండి జూలై 2 తారీకు ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు జూన్ 17 ఉదయం 6 గంటల నుండి జూలై 2ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది.సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 డి బి (ఏ), 45డిబి (ఎ), 65డిబి (ఎ), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ %ఒ% కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 188 ఐపిసి, సెక్షన్ 70(ఎ), 70(బి) 70 సి, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## చేబర్తి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

### సారథి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలకలు పంపిణీ



అక్షర విజేత గజ్వేల్ :-(మర్కుక్ )
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో శనివారం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నర్సింలు ఆధ్వర్యంలో చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సారథి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్తా ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పలకలు, బలుపలు,బిస్కెట్స్ అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, గ్రామ తాజా మాజీ సర్పంచ్ అశోక్, తాజా మాజీ ఉప సర్పంచ్ స్వామి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో చేరిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగిందని ప్రతి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు సారథి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్తా ఆధ్వర్యంలో చిన్నారులకు పలుకులు అందజేస్తారని అలాగే ఈ సంవత్సరం కూడా విద్యార్థిని విద్యార్థులకు పలకలు అందజేయడం జరిగిందని వారికి అభినందనలు తెలిపారు. అనంతరం గుడాల శేఖర్ గుప్తా మాట్లాడుతూ నేటి బాల బాలికలే రేపటి భావి భారత పౌరులు అని చిన్ననాటి నుంచే విద్యార్థిని విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.అలాగే ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సిద్దేశ్వర్,జర్నలిస్ట్ జాలని యాదగిరి,చిన్ని కృష్ణ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అఖిల,ఉపాధ్యాయురాలు నాగలక్ష్మి, సుదీష్ణ,స్వాతి,జ్యోతి, అంగన్వాడి టీచర్లు రాణి,స్వప్న, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
ఆదివారం జూన్ 16,2024
హైదరాబాద్

## ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి జన్మదిన వేడుకలు.







బోనకల్ జూన్ 15 అక్షర విజేత : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటిగా మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో మల్లు భట్టి విక్రమార్క నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాంతి నిలయంలోని దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు తదనంతరం ఖమ్మం బస్టాండ్ కూడలిలో కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తమ నాయకుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరెన్నో పదవులు పొందాలని, బట్టి విక్రమార్క నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ ,మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, జడ్పిటిసి మోదుగు సుధీర్ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, కోఆప్షన్ షేక్ జమాలుద్దీన్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామ కోటేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, షేక్ సాబీర్ పాషా (జానీ),పాసంగలపాటి కోటేశ్వరరావు, వట్టి కుండ రామకృష్ణ, షేక్ సైదా నాయక్, బీపీ నాయక్, మైనేని నారాయణ చిలక వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శివకుమార్ కు మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేసిన ఆపద్బాంధవుడు!!

### జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



అక్షర విజేత, శివంపేట.
శివంపేట్ మండల కేంద్రంలోనిచిన్న గొట్టిముకుల గ్రామంలో గుమ్మడి శివకుమార్ కు ప్రమాదవశాత్తు భుజం వెముక విరగడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించిన మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యుడు ప్రముఖ సంఘ సేవకుడు శివంపేట జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా సొంత నిధుల నుండి 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డ్ సభ్యుడు సయ్యద్ సలీం, శివకుమార్ రాములు, సయ్యద్ గౌస్, రాహుల్ మణికుమార్ అలీమ్, గుమ్మడి శేఖర్, అద్నాన్, పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 18న ఎక్సైజ్ శాఖలో పట్టుబడ్డ వాహనాల వేలం

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ నిజామాబాద్ ఆదేశాల మేరకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ జిల్లా అధికారి నిజామాబాద్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో 18న మంగళవారం ఉదయం 10 లకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ నిజామాబాద్ లో వివిధ ఎక్సైజ్ నేరాలలో పట్టుబడిన ద్విచక్ర వాహనముల బహిరంగ వేలం ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ బహిరంగ వేలానికి సంబంధించిన వివరాలకై నగర శివారులో ఉన్న బోర్గాం పాంగ్రాలో ఉన్న ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ లో సంప్రదించగలన్నారు. ఆసక్తి గలవారు డిపాజిట్లు చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనగలరని కోరారు.

ఈ బహిరంగ వేలానికి సంబంధించిన వివరాలకై నగర శివారులో ఉన్న బోర్గాం పాంగ్రాలో ఉన్న ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ లో సంప్రదించగలన్నారు. ఆసక్తి గలవారు డిపాజిట్లు చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనగలరని కోరారు.

## వాంకిడి మండలంలో ఎస్సీ పోస్ట్ మెట్రిక్ కళాశాల హాస్టల్ ని ప్రారంభించాలి

**-ఆసిఫాబాద్ ఎస్సీ ప్రిమెట్రిక్ హాస్టల్ కు అదనపు గదుల కోసం నిధులు మంజూరు చేసి నిర్మించాలి**

**-డివైఎఫ్ఐ కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్ వినతి పత్రం**



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో ఎస్సీ ప్రిమెట్రిక్ హాస్టల్ నందు పోస్ట్ మెట్రిక్ కళాశాల హాస్టల్ ను ప్రారంభించాలని మరియు ఆసిఫాబాద్ ఎస్సీ ప్రీమెట్రిక్ హాస్టల్ కి అదనపు గదులు నిర్మించాలని ఈరోజు డివైఎఫ్ఐ కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్ వినతి పత్రం అందజేయడం జరిగింది సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో తెలంగాణ మోడల్ డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల కలదు అందులో సుమారుగా 500 రూపాయలు విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి వచ్చి చదువుకుంటున్నారు వారికి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి అందుకని వాంకిడి మండలంలో ఇప్పుడున్న ఎస్సీ ప్రిమెట్రిక్ హాస్టల్స్ లో పోస్మెంటరీ కళాశాల ప్రారంభించాలని దాని ద్వారా విద్యార్థులకు లాభం జరుగుతుందని అన్నారు ఆసిఫాబాద్ ఎస్సీ ప్రీమెట్రిక్ హాస్టల్ లో సుమారుగా 100కు పైన విద్యార్థులు చదువుతున్నారు అందులో పోస్మెట్రిక్ కళాశాల హాస్టల్ కూడా ఉంది గదులు సరిపోక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు కావున అదనపు గదులకు నిధులు మంజూరు చేసి భవనాన్ని నిర్మించాలని అంటున్నారు వెంటనే అధికారి స్పందించి పై అధికారులకు లేఖ రాసి పోస్మెట్రిక్ కళాశాల హాస్టల్ మంజూర ఎలా చేస్తామని అదేవిధంగా ఆసిఫాబాద్ నిధులు మంజూరు చేసే విధంగా చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెలు కార్తీక్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ వినతి పత్రం అందజేశారు

## కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి మున్సిపాలిటీ లోని గవర్నమెంట్ స్కూల్లో కౌన్సిలర్ బుడుముల యాదగిరి,ఆధ్వర్యంలో పుట్టినరోజు సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ( కేఎల్ఆర్ ) చేతుల మీదుగా స్కూల్ పిల్లలకు స్కూల్ బ్యాగుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, జల్పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వాహనాల రిపేర్ షెడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన మేయర్



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : నగరంలోని ఖిల్లా ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో శనివారం మున్సిపల్ వాహనాల మరమ్మతుల కోసం షెడ్ నిర్మాణానికి నగర మేయర్ దండు నీతు కిరణ్ మున్సిపల్ కమిషనర్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ వాహనాల నిర్వహణ కోసం అవసరమైన చిన్న చిన్న రిపేర్లు చేయుటకు 43లక్షల రూపాయల నిధులతో షెడ్ నిర్మాణం చేయటం జరుగుతుందని తెలిపారు. రోజువారీ చెత్త తరలింపు చేసే వాహనాలు, నీటి సరఫరా వాహనాలకు ఏదైనా రిపేర్లు వచ్చినట్లయితే షో రూమ్ లలో చేయించటం ద్వారా సమయం వృథా కావటమే కాకుండా నగరంలో చెత్త నిర్వహణపై ప్రభావం పడుతున్నందున చిన్న చిన్న రిపేర్లు చేయుటకు వీలుగా షెడ్ నిర్మాణం చేస్తున్నామని, పనుల్లో జాప్యం జరగకుండా ఉండేందుకు తీసుకోవలసిన అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఇల్లందుల మమత, మున్సిపల్ డిప్యూటి ఇంజనీర్ ఆనంద్ సాగర్, అసిస్టెంట్ ఇంజినీర్ ఇనాయత్ కరీం తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం మర్కూక్ గ్రామం ఎంపీటీసీ చైతన్య శంకర్ రెడ్డి

అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలకేంద్రంలో నీలం నర్సమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎంపీటీసీ చైతన్య శంకర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పుట్ట ఆంజనేయులు, పేర్ల బాబు,దర్శనాలు నరేష్, లింగ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు పాల్పడి బానిసలు కావొద్దు మహేశ్వరంసీఐ

**-మహేశ్వరం మోడల్ స్కూల్ లో డ్రగ్స్ మరియు సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు నిర్వహించిన సీఐ వెంకటేశ్వర్లు**





అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం మోడల్ స్కూల్ లో డ్రగ్స్ మరియు సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ మరియు సైబర్ నేరాల పైన అవగాహన కల్పించరు.ప్రస్తుత రోజులలో విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారి మత్తులో పడి వారి యొక్క జీవితాలను కోల్పోతున్నారు అని మరియు ఇంటర్నెట్ గేమ్స్ పట్ల ఆసక్తి పెంచుకొని ఆన్లైన్ గేమ్స్ ఆడటం ద్వారా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు డబ్బులను కోల్పోవడం జరుగుతుంది అని మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు మరియు ఎస్సై రవీందర్, విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తూ చెడు అలవాట్లకు గురికాకుండా ఇంట్లో కుటుంబ సభ్యులకు మరియు బంధుమిత్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మంచి మార్గంలో నడిచి మంచిగా చదువుకోవాలని తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారుఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ధనుంజయ్,ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : తెలంగాణ సచివాలయంలో శనివారం రాష్ట్ర ఆరోగ్యాశాఖ మంత్రి దామోదర రాజా నర్సింహా ను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మర్యదాపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసమౌలిక సౌకర్యాలు లేవని, వివిధ విభాగల్లో సరిపడా వైద్యులు లేక ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని, జిల్లా సివిల్ ఆసుపత్రిలో సరైన మౌలిక సౌకర్యాలు, వైద్యులు లేక అత్యవసర సమయంలో రోగులు హైదరాబాద్ కి రావలసిన పరిస్థితి ఏర్పాడుతుందన్నారు. తక్షణమే సివిల్ ఆసుపత్రిలో ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పించి, వివిధ విభాగల్లో వెంటనే వైద్యులను నియమించాలని కోరారు. అలాగే ఆసుపత్రి అభివృద్ధికి సరిపడా నిధులు విడుదల చేయాలనీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందని ఆయన తెలిపారు.

## డిప్యూటీ సీఎం భటి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గుడ్ల శ్రీనివాస్



అక్షర విజేత మహేశ్వరం
డీర్,బి .ర్ .అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క, జన్మదినం సందర్భంగా వారిని ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన గుడ్ల శ్రీనివాస్ మహరాజ్, పుట్టగాళ్ల జగన్,పుట్టగాళ్ల అశోక్, అమృత నాయుడు, పద్మా, అరుణ, సురేష్ తదితరులు

## నులిపురుగు (నట్టలు) నిర్మూలనపై శిక్షణ కార్యక్రమం



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి మండలం లోని కమ్యూనిటి హెల్త్ సెంటర్ లో శనివారం రోజున జరిగిన జాతీయ నులి పురుగు ( నట్టలు) నిర్మూలన పై శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు చిలుక రవీందర్ హాజరయ్యారు ,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఒక సంవత్సరం నుండి తొమ్మిది సంవత్సరాల లోపు ఉన్న అంగన్వాడీ మరియు మన పాఠశాలలో ఉన్న పిల్లలకు 20 వ తేదీ మరియు 27 వ తేదీ రోజున నులి పురుగు నిర్మూలన కోసం అల్బెందాజోల్ టాబ్లెట్ వేయించాలి. నులి పురుగులు ( నట్టలు ) ఉన్న పిల్లలు పోషక ఆహార లోపంతో, రక్త హీనత తో ఎప్పుడు నీరసంగా అలసట తో ఉంటారు, పొట్ట లావుగా వుండి నిండు కుండ మాదిరిగా ఉంటుంది. శారీరక పెరుగదల లోపంతో, మానసిక అభివృద్ధిలో మందకొడిగా వుంటారు. వీరిని గమనించాలి ,ఇలాంటి వారికి తప్పనిసరిగా నులి పురుగుల నిర్మూలన మాత్ర అల్బెందాజోల్ టాబ్లెట్ ను అన్నం తిన్న తరువాత ఇరవై నిమిషాల తరువాత నోట్లో వేయించి నమిలి మింగేలా చూడాలి. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం రోజున కచ్చితంగా 100% మనమంతా కలిసి మన మండలం లోని చిన్నారులకు మంచి ఆరోగ్యవంతమైన పిల్లల కోసం అల్బెందాజోల్ టాబ్లెట్ ను వేయించే మహాయజ్ఞం లో మనమందరం భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రావు, డాక్టర్ శైలేంద్ర , ఎస్ హెచ్ ఓ ప్రసాద్, రవి నాయక్, మండలంలోని వివధ పాఠశాలల ప్రధనోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు మొదలగు వారు పాల్గొన్నారు.



## తల్లి లేదా తండ్రి నీ కోల్పోయిన పిల్లలకు ఉచిత విద్యను అందిస్తున్న అక్షయ ఇంగ్లీష్ మీడియం

### -మానవతా దృక్పథంతో అనాధ పిల్లలందరికీ ఉచిత విద్యను అందిస్తాం

### -కరస్పాండెంట్ తమ్మిడి కనకరాజు అక్షయ పాఠశాల



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారు తండ్రి లేదా తల్లి ని కోల్పోయిన పిల్లలకు ఉచిత విద్య ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. రాగంపేట గ్రామం లో దీకొండ మహేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించాడు. ఈయనకు ఇద్దరు చిన్న పిల్లలు వీరి గురించి తెలుసుకున్న అక్షయ ప్రవేట్ పాఠశాల యాజమాన్యం మానవతా దృక్పతం తో వెంటనే ఇద్దరు చిన్న పిల్లల కు ఉచిత విద్య ను అందివడానికి ముందుకు వచ్చారు. తండ్రి లేదా తల్లి కోల్పోయిన పిల్లలకు ఉచితంగా విద్య ను అందివడం మంచి నిర్ణయం అని ఈ నిర్ణయం తో పేదకుటుంబం ఎంతో ఆనందించారు. ఇది తండ్రి,తల్లిని కోల్పోయిన అనాధ పిల్లలకు అందరికి మేము ఉన్నామంటూ ఈ నిర్ణయం అందరికి కొనసాగుతుంది అని అక్షయ స్కూల్ యాజమాన్యం అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించినరాగంపేట గ్రామానికి చెందిన దీకొండ మహేందర్ ఇద్దరు పిల్లలకు ఉచిత విద్య అందించడానికి ముందుకొచ్చిన అక్షయ స్కూల్ యాజమాన్యం కు మహేందర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు .ఈ కార్యక్రమంలో అక్షయ స్కూల్ యాజమాన్యం కారాస్పాండేట్ తమ్మడి కనకరాజు, ప్రిన్సిపల్ తమ్మడి శ్రీమతి క్రి, శే,,దీకొండ మహేందర్ కుటుంబ సభ్యులు దీకొండ ప్రభాకర్, దీకొండ మారుతీ, దీకొండ రమేష్ తదితరులు హాజరయ్యారు.

## రంగు రాళ్ళు, ఉంగరాలతో వ్యాధులు నయం చేస్తామంటూ తిరుగుతున్న మోసగాళ్లను తిప్పి పంపిన ఎంపీటీసీ



అక్షర విజేత,చొప్పదండి:
రంగు రాళ్ళు, ఉంగరాలతో వ్యాధులు నయం చేస్తామంటూ చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో తిరుగుతున్న గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన మోసగాళ్లను స్థానిక ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి అడ్డుకుని ఇంకోసారి గ్రామంలోకి రావద్దంటూ హెచ్చరించారు. అమాయక ప్రజల బలహీనతలు ఆసరాగా చేసుకుని ప్రేయర్లు, ప్రార్థనలు, ఉంగరాలు రంగురాళ్ల పేరుతో వచ్చే మోసగాళ్ళ పట్ల ప్రజలుజాగ్రత్తగా ఉండాలని ఇలాంటి వారు కనబడితే పోలీసు లకు తెలియ చేయాలని ఆయన కోరారు.రామడుగు మండలంలోని ఒక గ్రామానికి చెందిన వారు ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారనికరీంనగర్ కమిషనర్ వీరికి కౌన్సిలింగ్ ఇచ్చి కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు.

## అటవీ శాఖ అధికారులపై దాడులు చేయడం దారుణం






అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
మోపాల్ మండలం కాల్పోల్ గ్రామంలో విధుల్లో ఉన్న అటవీ శాఖ అధికారులు, సిబ్బందిపై గిరిజనులు దాడి చేయడం హేయమైన చర్య అని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అటవీశాఖ ఎస్ఆర్వో రవిమోహన్ భట్, జేఎఫ్ఏ నిజామాబాద్ అధ్యక్షుడు సుధాకర్ రావు తెలిపారు. శుక్రవారం మోపాల్ మండలంలోని కాల్పోల్లో ఫారెస్టు అధికారులపై దాడి చేయడాన్ని నిరసిస్తూ శనివారం నగరంలోని అటవీశాఖ కార్యాలయంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం అటవీ సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. అటవీ భూముల్లో చెట్లు నరికేసి ఆక్రమించడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించి అటవీ శాఖ ఉద్యోగులకు సిబ్బందికి ఆయుధాలు సమకూర్చేలా మేలు చేస్తే మేలు చేసిన వారవుతారన్నారు. అలాగే ప్రజలు అవగాహన పెంచుకోవాలని భూముల్లో చెట్లు నరికేసి ఆక్రమించడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందన్నారు. కొందరు రాజకీయ నాయకులు స్వార్థ రాజకీయాల కోసం అమాయక ప్రజలను రెచ్చగొడుతుండడం వల్లే ప్రజలు ఇలా దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇది సరైన చర్యకాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫారెస్టు అధికారుల రక్షణ కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఆర్వో పద్మారావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్మూర్ లో తైబజార్ వేలంపాట వాయిదా




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో జరగల్సిన తైబజార్ వేలంపాట వాయిదా పడిందని మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆర్మూర్ మున్సిపాలిటిలో సాదారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కనీసా మొత్తం వేలంపాట రూ. 22.86 లక్షలు గా నిర్ణయించారు. ఈ ధరకు వేలంపాటలో టై బజార్ ను దక్కించుకోవడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో తైబజార్ వేలంపాట ను ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, కమిషనర్ రాజులు వాయిదా వేశారు. ఆర్మూర్ మున్సిపల్ టై బజార్ వేలం పాట నిర్వహించే తేదీని త్వరలోనే నిర్ణయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్న, కమిషనర్ రాజు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చల్లా నరసింహారెడ్డి



అక్షర విజేత మహేశ్వరం
ప్రజా భవన్ లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు విక్రమార్క, జన్మదిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం మల్లు బట్టి విక్రమార్క కేక్ కట్ చేశారు చల్లా నరసింహారెడ్డి, గజమాల వేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ధార్థ దశరథ్, మాజీ కర్మఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, కార్పొరేటర్ సిద్దాల మౌనిక శ్రీశైలం,మీర్పేట్ కార్పొరేషన్ సురేందర్ రెడ్డి,కీసరి యాదిరెడ్డి,కల కుమార్, పైల శేఖర్ రెడ్డి, పారశురాం, సైదులు, రాజేందర్, సొంటే వెంకటేష్, సంతోష్, భూచైయ్య నాయక్,ఆలా శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్ తదితులు పాల్గొన్నారు

## సాయి ధర్మ తేజ్ ను కలిసిన అంజూరు చక్రధర్



అక్షరవిజేత,శ్రీకాళహస్తి:
తిరుమల, కాణిపాకం దర్శనార్థం వచ్చి, తిరుగు ప్రయాణం అవుతున్న తెలుగు సినిమా నటులు సుప్రీం హీరో సాయి ధర్మ తేజ్ ని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో కలిసి వీడ్కోలు పలికారు

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి పాలాభిషేకం చేసిన పార్టీ శ్రేణులు





అక్షర విజేత చిలకలూరిపేట
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి 4 వ సారి ముఖ్యమంత్రిగా ఈ నెల 13 వ తారీఖున ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడు ఇటీవల సచివాలయంలో బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికల హామీల అమలులో భాగంగా 5 ఫైళ్లపై సంతకాలు చేశారు. మొదటి హామీగా మెగా %ణాజ% పై, రెండవ హామీగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం, మూడవ హామీగా సామజిక పెన్షన్ ను 3000 నుండి 4000 కు పెంచడం, నాల్గవ హామీగా అన్నా క్యాంటీన్ ల పునరుద్ధరణ, అయిదవ హామీగా నైపుణ్య గణన చేయటం వంటి బృహత్తర కార్యక్రమాలపై సంతకాలు చేసిన సంధర్భంగా చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పార్టీ నేతలు పాలాభిషేకం చేసి తమ హర్షాన్ని వ్యక్తం చేయడం జరిగింది.

## సఖి సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్, పాలియేటివ్ కేర్ సెంటర్, సఖి సెంటర్, అనాధల ఆశ్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ అందిస్తున్నటువంటి సేవలను పర్యవేక్షించారు. తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ లో డెంగ్యూ పరీక్ష ఎన్ఎస్-1 స్ట్రిప్స్ 223 అందుబాటులో ఉన్నాయన్నారు. మిగతా పరీక్షలకు సంబంధించి ఎన్ని కెమికల్స్ స్టాక్ ఉన్నాయని, రానున్న కాలానికి సీజనల్ వ్యాధుల ప్రభలే అవకాశం ఉన్నందున సరిపడా లాజిస్టిక్స్ కోసం ఇండెంట్ పెట్టి తెప్పించుకోవాల్సిందని సూచించారు. రికార్డులను రిపోర్టులను పరిశీలించారు. 24 గంటల్లోగా రిపోర్టులు పేషెంట్ కు చేరే లాగా చర్యలు తీసుకోవాలని అక్కడి సిబ్బందిని ల్యాబ్ టెక్నీషియన్లకు తెలపడం జరిగింది. అదేవిధంగా ట్యాల్టీవ్ కేర్ కేంద్రాన్ని సందర్శించగా అక్కడ డాక్టర్ చైతన్యకుమార్ అందుబాటులో లేనందున అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషెంట్లు, కొత్తగా రోగులుఎవరు రానందున క్షేత్రస్థాయి నుంచి ఇన్ పేషెంట్లు వచ్చేలాగా చూడాలని, సమయపాలన పాటించాలని సూచించారు. అదేవిధంగా సఖి సెంటర్లలో సిబ్బంది ప్రతిరోజూ సమయానికి వచ్చి సమయపాలన పాటించాలని అక్కడి సిబ్బందికి తెలిపారు. పక్కనే ఉన్న అనాధల ఓపెన్ సెంటర్లో ఉండే వారికి తగిన సమయంలో వైద్య సౌకర్యాలు అందిస్తూ చికిత్సను సమయానికి ఇవ్వాలని ఆరోగ్యంగా ఉండేలా చూడాలని, గాలి ధారాళంగా వచ్చేలాగా చూడాలని ప్రస్తుతమున్న ఏడుగురు అనాధలకు అందిస్తున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు.

## జగన్ అరాచకాల ప్రక్షాళనకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు ప్రారంభమే: ప్రత్తిపాటి









అక్షర విజేత చిలకలూరిపేట
మాజీ ముఖ్యమంత్రి జగన్ జమానా అరాచకాల ప్రక్షాళనలో ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు తొలి అడుగు మాత్రమే అన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఒక్కసంతకంతో రాష్ట్రవ్యాప్తంగా ఇన్ని సంబరాలు చేసుకుంటున్నారంటేనే జగన్‌రెడ్డి నాడు తీసుకున్న నిర్ణయం ఎంత దుర్మార్గమైనదో అర్థం చేసుకోవచ్చన్నారాయన. అదే కారణంగా ప్రజలు వైకాపా ప్రభుత్వాన్ని ఈడ్చి కొట్టినా ఇంకా ఆ రాక్షసచట్టం మంచిదేనంటూ జగన్ సమర్థించుకోవాలని చూస్తుండడం అతడి విపరీత మానసికస్థితికి నిదర్శనమన్నారు. ప్రజల ఆస్తి హక్కులను ప్రశ్నార్థకం చేస్తూ కబ్జాకోరులకు కొమ్ముకాసేలా వైసీపీ గత ప్రభుత్వం తీసుకువచ్చిన ఏపీ ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు సంతకం చేయడం పట్ల శనివారం చిలకలూరిపేట తెదేపా న్యాయ విభాగం సభ్యులు, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి ప్రజావ్యతిరేక నిర్ణయాలను తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ సమర్థించదని స్పష్టం చేశారు. పార్టీ తీసుకున్న రాజకీయపరమైన విధాన నిర్ణయంతో పాటు సమిష్టి పోరాటాల ఫలితమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. న్యాయవాదుల ఆందోళనలు, నిపుణుల అభిప్రాయల మేరకే ప్రజల స్థిరాస్తులకు ముప్పు ఉందని గుర్తించి కూటమి ప్రభుత్వం రాగానే ఈ చట్టాన్ని రద్దు చేయడం జరిగిందన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ సంతకం చేయడం చారిత్రాత్మకమని కొనియాడారు. ముఖ్యమంత్రి అంటే ప్రజా సేవకుడు అని చంద్రబాబు తన తొలి చర్యలతో చెప్పకనే చెప్పారన్నారు. ఇదే తరహాలో గడిచిన అయిదేళ్లలో జగన్ ప్రభుత్వం తీసుకున్న అనేక ప్రజాకంతక నిర్ణయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించబోతున్నారని స్పష్టం చేశారు. నాటి ప్రభుత్వం చెప్పినట్టల్లా తలాడించి వాటన్నింటిలో భాగం పంచుకున్న అధికారులూ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ప్రజలకు అన్యాయం చేసే చీకటి చట్టాన్ని రద్దు చేయాలన్న డిమాండ్ తో న్యాయవాదులు 100 రోజులపాటు పోరాటం చేశారని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్న ప్రత్తిపాటి వారందరికీ అభినందనలు తెలియజేశారు.

**ప్రత్తిపాటి పుల్లారావుకు అభినందనలు**

చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును శనివారం పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. చిలకలూరిపేట నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రత్తిపాటిని ఘనంగా సత్కరించారు. ఏఎంజీ డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతి, సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్‌వీఎస్‌సీవీఎస్ హైస్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ప్రత్తిపాటిని కలిసి అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ప్రత్తిపాటి చేతుల మీదుగా కిట్లను అందించారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే.



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- ఆసిఫాబాద్ మండలంలోని గోడవెల్లి ప్రాథమిక పాఠశాలను ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి సందర్శించారుఈ సందర్భంగా పాఠశాల మౌలిక వసతులను పరిశీలించారు విద్యార్థులకు అందు తున్న సమరూప దుస్తులు పాఠ్య పుస్త కాలు మధ్యాహ్న భోజన వసతులపై విషయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని విద్యార్థుల సంఖ్యనుపెంచాలన్నారు బడి మానేసిన విద్యార్థులను గుర్తించి పాఠశాలలో చేర్పించాలన్నారు విద్యార్థులకునాణ్యమైన విద్యను అందించాలన్నారు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలిపారు వర్షాలుకురిసినపుడు పాఠశాల భవనం పైకప్పు కురుస్తుందని విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఉపాధ్యాయులుతెలపడంతో కలెక్టర్ వెంటనే స్పందించి డాంబర్ షీట్ ఏర్పాటు చేయించారుఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ భాస్కర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## లక్ష యాభై వేల దేశీదారు పట్టివేత



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని తిలక్ నగర్లో శనివారం ఎక్సైజ్ అధికారుల దాడులు నిర్వహించారు కాగజ్ నగర్ ఎక్సైజ్ సీఐ వీ రవి తెలిపిన వివరాల ప్రకారం తిలక్ నగర్ కు చెందిన యేనం రాజు ఇంటిని సోదాలు చేయగా రూ. లక్ష యాభై వేల విలువ గల 3000వేల బాటిళు ్ళ(90 ఎంఎల్) దేశీదారు బాటిల్స్ స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు ఎస్ఐ సురేష్ సిబ్బంది శ్రీనివాస్ మల్లేష్ సతీష్ మండల్ స్రవంతి పాల్గొన్నారు

## ప్రత్తిపాటి విజయం సాధించిన సందర్భంగా సాహస యాత్ర చేసి మొక్కులు చెల్లించిన టిడిపి శ్రేణులు...



అక్షర విజేత చిలకలూరిపేట
రాష్ట్రంలో ఉమ్మడి కూటమి భారీ విజయం సాధించినందుకు గాను, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి పదవి చేపట్టినందుకుగాను అలాగే చిలకలూరిపేట నియోజకవర్గ శాసన సభ్యులుగా ప్రత్తిపాటి పుల్లారావు గారు భారీ మెజార్టీతో విజయం సాధించినందుకు చిలకలూరిపేట నియోజకవర్గంలో గల కొండవీడు కోట అడ్డ మార్గం గుంటూరు హైవే ప్రక్కన గల చౌడవరం లోపల గుండా కొండల మధ్య గల పురాతన కాలంలో రాజులు ప్రయాణం చేసినటువంటి కొండల మధ్యగా రాళ్ళ, రప్పలమీద కొండమీదకు నడుచుకుంటూ వెళ్లి 18వ వార్డు అధ్యక్ష, కార్యదర్శులు ఆరెకట్ల కోటేశ్వరావు, మేకనబోయిన సాంబశివరావు గార్ల ఆధ్వర్యంలో సాహస యాత్ర చేసి మొక్కులు చెల్లించుకోవడం జరిగింది....

కొండపై వేంచేసి ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారిని గత నాలుగు నెలల క్రితం దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం జరిపించి ప్రత్తిపాటి భారీ మెజార్టీతో గెలుపొందాలని మొక్కుకొని రావడం జరిగింది.....

కనుక ఇప్పుడు ఆ మొక్కును చెల్లించేందుకు తన మిత్ర బృందంతో వెళ్లి చెల్లించినందుకు చాలా సంతోషంగా ఉందని అలాగే ఉమ్మడి కూటమి మంచి విజయం సాధించినందుకు గాను అలాగే ముఖ్యమంత్రిగా చంద్రబాబు గారు మళ్లీ రావటం రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని అలాగే గతంలో నియోజకవర్గాన్ని బాగా అభివృద్ధి చేసింది మన ప్రతిపాటి పుల్లారావు గారేని తిరిగి మళ్లీ అలాంటి రోజులు వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు...

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎస్ సుభాని,జిల్లా పార్టీ కార్యదర్శి సయ్యద్ వహాబ్, మల్నేని రమేష్ బాబు, కొండా శ్రీను, కే చంద్రశేఖర్,మండవ వెంకట్రావు, సిరమా బుజ్జి, పరమేష్, %ూ=% శ్రీను, వేల్పూరి చిరంజీవి, షేక్ ఖాదర్ వలీ, గజేంద్ర ఏడుకొండలు, అంజి, కొండేబోయిన వాసు,మాసిపల్లి శ్రీను, పవన్, బడేమియా తదితరులు పాల్గొన్నారు...

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు స్టూడెంట్ కిట్ ను పంపిణీ



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట:ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో పేట నియోజవర్గం నుండి గెలుపొందిన శాసనసభ్యులుప్రత్తిపాటిపుల్లారావును వారి స్వగృహంలో ఆర్ వి ఎస్ సి వి ఎస్ హై స్కూల్ సిబ్బంది శాలువాతో , పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్టూడెంట్ కిట్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు టి.సత్యనారాయణ ,టి.సుధాకర్ హరిప్రసాద్, వి.హనుమాయమ్మ, జి జయసుధ, వి సుభాషిని, పి రామ మోహన్ ,సిహెచ్ వి శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ మాజేటీ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొనడం జరిగింది.






# వినుత కోటా ని కలిసిన కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లు

**-శ్రీకాళహస్తి జనసేన ఇంచార్జ్ వినుత కోట భరోసా**




అక్షరవిజేత,శ్రీకాళహస్తి:
ఆంధ్ర రాష్ట్ర జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ లోని ముఖ్యులు శ్రీకాళహస్తి పట్టణం లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నియోజకవర్గ ఇంఛార్జి వినుత కోటాని మర్యాదపూర్వకంగ కలిసి శు భాకాంక్షలు తెలిపి, రాష్ట్రంలో 3600 మంది జూనియర్ లెక్చరర్లు ఎదుర్కొంటున్న సమస్యలు తెలిపారు. కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లను పర్మనెంట్ చేస్తామని గత ప్రభుత్వం జి.ఓ ఇచ్చినా అమలు చెయ్యలేదని, వారి సమస్యను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తప్పకుండా ఉప ముఖ్యమంత్రి దృష్టికి సమస్య తీసుకుని వెళ్లి వారికి అండగా ఉంటామని వినుత కోట హామీ ఇచ్చారు.

# అప్పుల బాధతో ఒక వ్యక్తి ఆత్మహత్య



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పట్టణ కేంద్రానికి చెందిన మేడం నరేష్ (50) అనే వ్యక్తి అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు భీంగల్ ఎస్సై హరిబాబు తెలిపారు. ఈనెల 12న ఇంటి నుండి వెళ్లి పోయిన మృతుడు శుక్రవారం భీంగల్ అడ్డగుట్ట వద్ద శవమై కుళ్ళిపోయిన శవం లభ్యమైందని అన్నారు. కుటుంబ సభ్యులు ఇంటి నుండి వెళ్లిపోయిన నాటినుండి నరేష్ కొరకు వెతకడం ప్రారంభించారని తెలిపారు. అడ్డ గుట్ట వద్ద చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందడం కుటుంబ సభ్యులను కలిచివేసింది. ఏది ఏమైనా అప్పుల బాధతో తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న మేడమ్ నరేష్ ఇంటి దిక్కు కోల్పోవడంతో కుటుంబం వీధిపాలైందని స్థానికులు పేర్కొంటున్నారు. మూడు రోజుల క్రితం చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందడంతో శవం చెట్టు నుండి కిందపడి కుళ్ళి పోయింది. మృతుని భార్య రాధ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆత్మీయ కుటుంబాలను పరామర్శించిన జడ్పిటిసి జోరుక సదయ్య



అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
భూపాలపల్లి మండలంలోని పుల్లూరు రామయ్య గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు పిట్టల కేశవులు తండ్రి పిట్టల దుర్గయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరమర్శించారు .అనంతరం మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బల్గురి రామారావు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన లిజడ్పిటిసి జోరుక సదయ్య మండల పార్టీ అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు

# రాష్ట్రంలో ప్రజాపాలన శకం ప్రారంభం

**-ప్రత్తిపాటి ఆధ్వర్యంలో చిలకలూరిపేట సమగ్రాభివృద్ధి**

**-జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో- కన్వీనర్ పెంటేల బాలాజి**



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట: రాష్ట్రంలో నిరంకుశ, ప్రజా కంతక పాలన ముగిసి కూటమి ఆధ్వర్యంలో ప్రజాపాలన శకం మొదలైందని, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అయిదు హామీల అమలు చేయడంపై అన్ని వర్గాల ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. శనివారం ఆయన కార్యాలయంలో బాలాజి విలేకర్లతో మాట్లాడుతూ భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు, పింఛన్ల మొత్తం రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, మెగా డీఎస్సీ ప్రకటన, నైపుణ్య గణన కార్యక్రమాలు ప్రజలకు అన్ని విధాలుగా మేలు చేయనున్నాని వెల్లడించారు. ప్రజా తీర్పు చరిత్రాత్మకమని, కూటమి ప్రభుత్వం ప్రజల కలలను సాకారం చేస్తుందన్నారు.

ప్రత్తిపాటి ఆధ్వర్యంలో పేట సమాగ్రాభివృద్ధి....

కూటమి ఎమ్మెల్యేగా గెలుపొందిన ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో చిలకలూరిపేట సమగ్రాభివృద్ధి చెందనుందని బాలాజి ఆశాభావం వ్యక్తం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో చిలకలూరిపేటలో అభివృద్ధి శూన్యమని, ఎన్నికలకు ముందే చిలకలూరిపేట నుంచి గెలిచిన ఎమ్మెల్యే పరారయ్యారని వెల్లడించారు. చిలకలూరిపేట మోటారు కార్మికులకు ఆటోనగర్, గ్రామాల్లో, పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం , కొండవీడు అభివృద్ధి, రైతులకు సాగునీరు, ఎత్తిపోతల పథకాల మరమత్తులు ఇలా అనేక అంశాలపై ప్రత్తిపాటి దృష్టి సారించనున్నారని వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వానికి ముందు చిలకలూరిపేటలో అభివృద్ధికి బాటలు వేసిన ప్రత్తిపాటి, తన మార్కు పాలనతో ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని పేర్కొన్నారు. చిలకలూరిపేట ప్రాంత ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి మాజీ మంత్రి, ప్రత్తిపాటి పుల్లారావు తిరిగి గెలుపొందటంతో అభివృద్ధి శరవేగంగా పరుగులు తీయనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ముస్లిం సోదర, సోదరిమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు.

**-జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన మసీదులు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు.**

**-మత పెద్దలతో సమావేశమై మతసామరస్యాన్ని కాపాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి.**

**-ప్రశాంత వాతావరణంలో సుఖ సంతోషాల నడుమ ముస్లిం సోదర సోదరీమణులు వారి కుటుంబ సభ్యులతో బక్రీద్ పండుగ జరుపుకోవాలని ఆకాంక్ష :జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఐపీఎస్.,**



అక్షర విజేత చిలకలూరిపేట
జూన్ 17వ తేదీన ముస్లిం సోదర,సోదరీమణులు బక్రీద్ పండుగ జరుపుకోనున్న నేపథ్యంలో పల్నాడు జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండగ జరుపుకునే విధంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని దిశ నిర్దేశం చేశారు.జిల్లా వ్యాప్తంగా గో సంరక్షణ చట్టం-2017 అమలులో ఉంది. గోవులను ఒక చోట నుండి మరొక చోటుకు తరలించే క్రమంలో తగిన పత్రాలను కలిగి ఉండవలెను.గోవులను వదించడం పూర్తిగా నిషిద్ధం. ఈ చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే, అట్టివారిపై చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలాగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.జిల్లా వ్యాప్తంగా సరిహద్దుల వద్ద అంతః రాష్ట్రా,అంతః జిల్లా చెక్పోస్టులను ఏర్పాటు చేసి గోవుల రవాణాపై నిరంతరం గట్టి నిఘా పెంచడంజరిగింది.మతసామరస్యానికి భంగం కలిగించే విధంగా ఎవరైనా రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఏదైనా అవాంఛనీయ సంఘటనలు ఉత్పన్నమయ్యే పరిస్థితులు ఉంటే, ప్రజలు వెంటనే అప్రమత్తమై పల్నాడు జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 9440796184 కు సమాచారాన్ని అందించాలని జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్ గారు జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ సబ్స్టేషన్ వద్ద రైతుల ధర్నా

**-డీడీలు కట్టి మూడు నెలలు గడుస్తున్న ట్రాన్స్ఫార్మర్లు ఇవ్వడంలో జాప్యం నిరసిస్తూ.**

అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
ట్రాన్స్ఫార్మర్ల కోసం డీడీలు కట్టి మూడు నెలలు గడుస్తున్నా ట్రాన్స్కో అధికారులు రేపు మాపు అంటూ కాలం వెళ్లదీయడంతో, అధికారుల పనితీరును నిరసిస్తూ శనివారం కామారెడ్డి జిల్లా తిమ్మక్కపల్లి గ్రామ రైతులు నిరసనకు దిగారు. డిడి ల కట్టి న రైతులకు ట్రాన్స్ఫార్మర్లు ఇవ్వకపోవడంతో చిన్న మల్లారెడ్డి విద్యుత్ సబ్స్టేషన్ వద్ద రైతులు ధర్నాకు దిగారు. కామారెడ్డి ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. పెద్ద ఎత్తున రైతులు తరలి రావడంతో రోడ్డుకి ఇరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ట్రాన్స్కో అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తక్షణం ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయాలంటూ రైతులు డిమాండ్ చేశారు.

# సైబర్ మోసాల పట్ల అవగాహన కార్యక్రమం

**స్వచ్ఛంద సేవ సంస్థ సొసైటీ ఫర్ సోషల్ (ఎస్ ఎస్ టి ) ట్రాన్సటేషన్స్ ఆధ్వర్యంలో**



అక్షర విజేత బాన్సువాడ ఆర్సి
నస్రుల్లాబాద్ మండల పరిధిలో నెమ్లి గ్రామంలో శనివారము సైబర్ నేరలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు ..
ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండి జాగ్రత్త పడాలని జిల్లా క్రో ఆర్డినేటర్ డి శ్రీనివాస్ . మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లు, ఇతర ఫోన్లకు వచ్చే మోసపూరిత కాల్స్, లింక్లను, మెసేజ్లకు సమాధానం ఇవ్వవద్దని తెలిపారు. సైబర్ మోసంచేసే కేటుగాళ్లు గ్రామీణ ప్రాంత ప్రజలను, ఉద్యోగులను, వ్యాపారులను లక్ష్యంగా చేసుకొని బ్యాంక్, పోలీస్, ప్రభుత్వ అధికారులమంటూ మోసం చేస్తూ ఫోన్కు వచ్చిన ఓటిపి చెప్పాలని కోరతారని అలాంటివి అసలే నమ్మవద్దన్నారు. బ్యాంక్ అధికారులమని చెపితే బ్యాంకుకు వస్తామని సమాధానమిచ్చి ఫోన్ కట్ చేయాలని తెలిపారు. బ్యాంక్ మేనేజర్ల పేరుతో ఆన్లైన్లో డబ్బులు మోసపూరిత మాటలతో ట్రాన్స్ ఫర్ చేయించుకున్నారని తెలిపారు. అంతేగాకుండా మనం ఆర్డర్ ఇవ్వకుండా మీకు పార్సిల్, లేదా గిఫ్ట్ వచ్చిందని చెప్పే మాటలు, పంపే లింక్లు, క్యూఆర్ కోడ్లు నమ్మవద్దన్నారు. వారు చెప్పిన మాటలు విన్నా, ఫోన్లో వచ్చిన లింక్లు, క్యూఆర్ కోడ్లు ఓపెన్ చేసినాదృష్టికి తీసుకరావాలన్నారు.
బ్యాంక్ ఖాతాల వివరాలను హ్యాక్ ఆన్లైన్లో మొత్తం డబ్బు లను దోచుకుంటారని అలాగే ఏటిఎం, క్రెడిట్ కార్డ్ బ్లాక్ అయిందని వచ్చే కాల్స్ నమ్మవద్దని హెచ్చరిస్తూ అలాంటి ఏదైనా సమస్యవస్తే సంబందిత బ్యాంక్కు వెళ్లి నిర్ధారణ చేసుకోవాలన్నారు. ఆన్లైన్ మోసాలు జరి గితే వెంటనే సైబర్ క్రైమ్ 1930 నెంబర్కు కాల్ చేసి సహకారం పొందాలని! లేదా సమీప పోలీస్ స్టేషన్ను వెంటనే సంప్రదించాలని ఇలా వెంటనే స్పందించి తెలిపితే పోయిన డబ్బులు తిరిగి పొందే అవకాశం ఉందన్నారు.
, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ విషయంలో ప్రజలను చైతన్యపరచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ డి శ్రీనివాస్ కౌన్సిలర్ బాలకృష్ణ పరువయ్య గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నగల కోసమే వృద్ధురాలి హత్య

**-నిందితుడు అరెస్ట్.. రిమాండ్**

**-వివరాలు వెల్లడించిన సీఐ కృష్ణ**



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
ఈనెల 12న బాన్సువాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడ్కోల్ శివారులో రెండు పడక గదిలో ఉప్పెర సాయవ్వ అనే వృద్ధురాలు హత్యకు గురైంది. ఈ హత్య పట్ల పోలీసులు గుర్తుతెలిసిన వ్యక్తులే వృద్ధురాలిని హత్య చేసినట్లు అనుమానించారు. వారి అనుమానం నిజమైంది. రెండు పడక గదిలో ఉప్పెన సాయవ్వ ఇంటి కింద ఉంటున్న తొడిమెల సాయిరాం ఈ హత్యకు పాల్పడినట్లు సిఐ కృష్ణ వెల్లడించారు. శనివారం నిందితున్ని అరెస్టు చేసే సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించి హత్యకు గల కారణాలను వెల్లడించారు. తొడిమెల సాయిరాం ఇంట్లో ఎవరు లేనిది చూసి నిద్రిస్తున్న ఉప్పర సాయవ్వ నోట్లో గుడ్డలు గుచ్చి, ఊపిరి ఆడకుండా చేసి హత్య చేశారు. మెడలో ఉన్న బంగారం గుండ్లు, చెవులకున్న బంగారం తీసుకొని పరారయ్యారు. సాయిరాం పట్టుకొని విచారించగా తానే హత్య చేసినట్లు అంగీకరించినట్లు సీఐ కృష్ణ వెల్లడించారు. అప్పులతో బాధపడుతున్న సాయిరాం అప్పులు తీర్చడానికి నగల కోసమే ఉప్పెర సాయవ్వను హత్య చేసినట్లు సిఐ కృష్ణ వెల్లడించారు. నిందితుడు సాయిరాంను శనివారం అరెస్టు వేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని సిఐ వెల్లడించారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
ఆదివారం జూన్ 16,2024

## నిరుపేద కుటుంబా సభ్యులకు ఎల్ఓసి అందజేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పి శ్రీనివాస్ అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతుంటే, కుటుంబ సభ్యులు వైద్యుల సలహా మేరకు నిమ్స్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు తీసుకువెళ్లారు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొత్తపెల్లి గ్రామానికి చెందిన పి. శ్రీనివాస్ నిరుపేద కుటుంబమే కాకుండా, చికిత్సనిమిత్తం డబ్బులు సరిపోక పోవడంతో, బాధిత చికిత్స పొందుతున్న కొత్తపల్లి గ్రామానికి చెందిన పి. శ్రీనివాస్ కుటుంబ సభ్యులు మోర్తాడ్ లోని ప్రజ నిలయం భవనంలో బాల్కొండ నియోజకవర్గం ముత్యాల సునీల్ కుమార్ రెడ్డిని కలిసి తమ గోడును రోధిస్తూ వెళ్ళబోసుకున్నారు. దాంతో కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వైద్య ఖర్చులు నిమిత్తం రెండు లక్షల 60 వేల రూపాయల ఎల్ఓసి ని బాధిత కుటుంబానికి అందజేశారు. దీంతో కుటుంబ సభ్యులు తమను సకాలంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉప ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి.....



అక్షర విజేత,కొండమల్లేపల్లి.
కొండమల్లేపల్లి మండలం కేంద్రంలోని ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,ఆర్థిక,ప్రణాళిక మరియు విద్యుత్ శాఖల మంత్రి,మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్య నాయక్, నరేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన హెూంగార్డ్ నారాయణస్వామిని

### -పూలమాలవేసి శాలువాతో సత్కరించిన పారా లీగల్ వాలంటీర్ మంగళపల్లి శ్రీనివాస్



అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా పదవి విరమణ పొందిన నాగంపల్లి నారాయణస్వామి కి మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్లో పి ఎల్ వి గా డ్యూటీ నిర్వహిస్తున్న మంగళపల్లి శ్రీనివాస్ నారాయణస్వామి హెూంగార్డు దంపతులను పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. అనంతరం పారా లీగల్ వాలెంటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఆయన హెూంగార్డు వృత్తి దైవంగా భావించి అంకితభావంతో పని చేసి పేరు ప్రాక?ృతలు తెచ్చుకున్న నారాయణస్వామి హెూంగార్డ్ సేవలు మరువలేనివని అలాగే అతని చూసి మిగతా హెూంగార్డ్స్ ఆదర్శం తీసుకొని మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్. ఎస్ ఐ అశోక్. పోలీస్ సిబ్బంది హెూంగార్డ్స్ తదితరులు పాల్గొన్నారు

## మాల పెరుమల వెంకటస్వామి పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి



అక్షర విజేత చిన్నంబావి
వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పరిధిలోని పెద్దదగడ గ్రామానికి చెందిన మాల పెరుమాళ్ళ వెంకటస్వామి పై బండ రాయి తో తలపై దాడి చేసి గాయపరిచిన అదే గ్రామానికి చెందిన ఎర్ర గొల్ల గౌనికాడి సుధాకర్ పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మూలె కేశవులు ఎస్ఐ గారిని డిమాండ్ చేశారు.తేదీ 15-06-2024 ఈరోజున ఉదయం 9:30 గంటల ప్రాంతంలో దళిత మాల పెరుమాళ్ళ వెంకటస్వామి తమ స్వంత పొలంలో కంప చెట్లను నరకడానికి రోడ్డు వెంట వెళుతుండగా అదే గ్రామానికి చెందిన ఎర్ర గొల్ల గవిని కాడి సుధాకర్ టీవీఎస్ లూనాపై వెనుక నుంచి ముందుకు వచ్చి వెంకటస్వామి అడ్డగించి మాల లంజా కొడకా నీవు చేతబడి చేసి మందిని చంపే వాడివిరా మీ మాల లంజా కొడుకులకే డిమాండ్ ఎక్కువరా నిన్ను ఎలాగైనా చంపుతా అని దళిత వెంకటస్వామి చేతిలో ఉన్న గొడ్డలిని గొల్ల సుధాకర్ గుంజుకొని వెంకటస్వామి తలపై దాడి చేశాడు.వెంకటస్వామి వెంటనే కింద పడిపోయాడు అంతటితో ఆగకుండా పెద్ద రాయి బండ తీసుకొని ముఖం ఎడమ భాగాన దాడి చేయడం జరిగింది.ఎక్కువ కు లమని అహంకారంతో ఉద్దేశపూర్వకంగా పొలం పనికి రోడ్డు వెంట వెళ్తున్న దళిత మాల వెంకటస్వామిని బండరాయితో దాడి చేసి హత్య చేయడానికి ప్రయత్నం చేసిన ఎర్ర గొల్ల సుధాకర్ పై హత్య ప్రయత్నం కేసు తో పాటు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మూలె కేశవులు వనపర్తి జిల్లా డిఎస్పి వారికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంకట రాములు,శేఖర్,కంటే శివశంకర్,కంటే వెంకటస్వామి,జి రాజు,పి కురుమూర్తి,రోషన్న,తదితరులు పాల్గొన్నారు.

## డిలెట్ చేయండికామారెడ్డి జిల్లాలో ఘోరం రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి





అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండలంలోని బేగంపూర్ గేటు వద్ద శనివారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది.. మానేపూర్కు చెందిన రియాజుద్దీన్, శాంతాపూర్ చెందిన శివరాం కలిసి ద్విచక్ర వాహనంపై బేగంపూర్ గేటు వద్ద ఎన్ హెచ్ 161 రోడ్డు దాటుతున్నారు. ఈక్రమంలో హైదరాబాద్ నుంచి మహారాష్ట్ర వైపు వేగంగా వెళ్తున్న కారు వారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు తీవ్ర గాయల గుర్రై అక్కడికక్కడే మృతి చెందారు. కారు స్తంభాన్ని ఢీకొట్టడగా.. బెలూన్స్ తెరుచుకోవడంతో వాహనంలోని ఇద్దరు గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనలో ద్విచక్ర వాహనాకి మంటలు అంటుకుని దగ్ధమైంది. సంఘటనా స్థలానికి పెద్దకొడప్గల్ ఎస్సై కోనారెడ్డి, బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి, పిట్లం ఎస్సై నిరేష్ చేరుకొని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు

## అత్యాచారం హత్య చేసిన నిందితుడిని ఉరిశిక్ష విధించాలి: భీమ్ వెంకట్



అక్షర విజేత చిన్నంబావి
చిన్నంబావి మండల పరిధిలోని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భీమ్ వెంకట్ మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సమీపం లోని, కట్నపల్లి రైస్ మిల్లు వద్ద ఆరేళ్ల బాలిక సహస్ర అనే బాలికను అత్యాచారం హత్య చేసిన నిందితునికి ఉరిశిక్ష విధించా లని,వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశంలో నిర్భయ లాంటి చట్టాలు వచ్చినా,కూడా పసిపిల్లలపై మరియు విద్యార్థు లపై అత్యాచారాలు ఆగడం లేదని అన్నారు.అందుకు ప్రభుత్వం, చట్టంపై పూర్తి అవగాహన ప్రజల్లో కల్పించాలని వారు అన్నారు,అలాగే కొత్తగూడెం జిల్లా,మణుగూరులో తొమ్మిదేళ్ల బాలికపై,40 ఏళ్ల వ్యక్తి లైంగిక దాడికి ప్రయత్నించాడని,అతనిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.భీమ్ వెంకట్
బహుజన సమాజ్ పార్టీ
చిన్నంబావి మండల ఉపాధ్యక్షుడు
కొల్లాపూర్ నియోజక వర్గం

## మత్స్యకార భరోసా విషయంలో న్యాయం జరిగేలా చూడండి



అక్షర విజేత విశాఖ బ్యూరో:: చేపలు వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు జీవనభృతి కింద రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న మత్స్యకార భరోసా ఆర్థిక సహాయం కొన్ని సాంకేతిక కారణాలవల్ల అందలేదని ఈ విషయంలో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తమకు న్యాయం చేయాలని విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కు మత్స్యకార కళాసీలు శనివారం ఉదయం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు, దీనిపై స్పందించిన వాసుపల్లి గణేష్ కుమార్ వెంటనే ఈ విషయం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున దృష్టికి తీసుకు వెళ్లి తగు న్యాయం చేయమని కోరగా కలెక్టర్ సమస్యను పరిశీలించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు వాచుపల్లి తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఏప్రిల్ 14 నుంచి 15 వరకు చేపల వేట నిషేధ కాలంలో ఎటువంటి పనులు లేని కారణంగా ఆదాయం లేని మత్స్యకారులకు జీవన బ్రుతికింద ఇస్తున్న మత్స్యకార భరోసా ఆర్థిక సహాయం ప్రభుత్వం నుంచి అందక ప్రస్తుతం విశాఖ జిల్లాలోని 2061 మంది మత్స్యకారుల కుటుంబాలు ఆకలి దప్పులతో అలమటిస్తున్నారని తెలిపారు, దీనికి ప్రధాన కారణం మత్స్యకార భరోసా 2024- 25 పురం ధ్రువీకరణ జాబితా ప్రకారం ఫిషింగ్ బోట్ లో ఆయిల్ కార్డు వాడకపోవడం అన్నారు, ఈ కారణంగా 2061 మంది మత్స్యకార కళాసీలను అనర్హులుగా జాబితాలో ప్రభుత్వం చేర్చడం జరిగింది అని తెలిపారు, మత్స్యకారు కలసి ఇచ్చిన సమాచారం ప్రకారం ఫిషింగ్ బోట్లలో వాడే ఆయిల్ సబ్సిడీ డిస్కౌంట్ లీడర్ కు తొమ్మిది రూపాయలు ఉన్నప్పటికీ వాస్తవానికి వారికి ఏడు రూపాయల 50 పైసలు మాత్రమే వస్తున్నదని, దీని కారణంగా బోట్లకు వచ్చిన ఆయిల్ పై వస్తున్న సబ్సిడీ రేటు తక్కువగా ఉన్నందున వారు నష్టాలను భరించవలసి వస్తుందని వాపోతున్నారని తెలిపారు, ఆ కారణంగానే ఆయిల్ కార్డులను వినియోగించడం లేకపోవడం సాంకేతిక కారణంతో మత్స్యకార భరోసా 2061 మంది మత్స్యకార కళాసీలను అర్హులుగా పరిగణించి వారికి అందవలసిన మత్స్యకార భరోసా వచ్చే విధంగా చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ను కోరినట్లుగా వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి.



అక్షర విజేత, మరికల్/ ధన్వాడ,:
మరికల్ :బడికి వెళ్ళేటటువంటి విద్యార్థిని విద్యార్థులను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని ఎం పీ పీ ఎస్, జెడ్ పి హెచ్ ఎస్, ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మహమ్మద్ ఇస్మాయిల్, జీ, హెచ్ , ఎం,మిర్జా కరీముళ్ళ అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి సన్నాహక సమీక్ష సమావేశంలో పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరానికి బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామాలలోని తల్లిదండ్రులు,ప్రజలందరూ బాధ్యతగా తీసుకొని బడికి పోయే విద్యార్థులందరినీ ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాల విద్యార్థుల అడ్మిషన్ సంఖ్య పెంచాలని ప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను బోధిస్తున్నామని విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మంచి భవిష్యత్ డెవలప్మెంట్ స్కిల్స్ నేర్పిస్తున్నామని తమ పాఠశాలలో చదివినటువంటి ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అధిక మార్కులు సాధించరని వారు అన్నారు,ఈ నెల 12వ తేదీ నుంచి పాఠశాలలు పున ప్రారంభం అయినా విషయం విధితమే, మైనార్టీ ముస్లిం తల్లిదండ్రు లందరూ తమ పిల్లలను ఉర్దూ మీడియం పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు



అక్షర విజేత ఎర్రుపాలెం:
తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు.ఎర్రుపాలెం మండల పరిధిలోని కండ్రిక గ్రామానికి చెందిన ఏజెంట్ల సాయికుమార్ (వి ఎస్ కే) ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బాలాజీ భవనం జమలాపురం వృద్ధాశ్రమంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ముందుగా కేక్ కట్ చేసి జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వృద్ధులకు పళ్ళు ఫలాలు స్వీట్లు పంచిపెట్టారు.అనంతరం సాయికుమార్ మాట్లాడుతూ కార్య దీక్షకుడు మండల అభివృద్ధి ప్రదాత కృషివల్లిని జన్మదిన వేడుకలను వృద్ధాశ్రమంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనుమోలు కృష్ణారావు, గుడేటి బాబురావు,దేవరకొండ రాజీవ్ గాంధీ,కంచర్ల వెంకట నరసయ్య, కృష్ణారెడ్డి,సాయికుమార్ మిత్ర బృందం గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు

## ఎంపీ భరత్ కు శుభాకాంక్షలు తెలిపిన వంశీకృష్ణ



అక్షర విజేత విశాఖ బ్యూరో:
విశాఖ ఎంపీగా ఘన విజయం సాధించిన శ్రీ భరత్ కు జనసేన విశాఖ నగర అధ్యక్షులు-దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాండురంగాపురంలో గల భరత్ నివాసంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు, రాష్ట్రంలోనే అత్యధిక శాతం దక్షిణ నియోజకవర్గంలో మొదటి స్థానంలో ఎమ్మెల్యేగా గెలుపొందడానికి సహకరించిన ఎంపి భరత్ కు అదే విధంగా ప్రచారంలో ప్రత్యేకతను చాటుకున్న శ్రీ భరత్ సతీమణి తేజస్వినికి ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు, కార్యక్రమంలో వంశీకృష్ణ తో పాటు సునీల్, మోహిత్ పలువురు జనసేన, టిడిపి, బిజెపి నాయకులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదాల అంచున రెబ్బన రోడ్డు ఆగమరిస్తే యాక్సిడెంట్లే...! నేషనల్ హైవే 363 విలేజెస్ అప్రోచ్ రోడ్ అధ్వాన పరిస్థితి





అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
రెబ్బెన మండలంలోని గ్రామాలు కిష్టాపూర్ నంబాల జక్కులపల్లి గంగాపూర్ కొమురవెల్లి రాజారం నారాయణపూర్ మొదల గ్రామాల నుండి ప్రజలు నిత్యం ఇదే రోడ్డు గుండా రాకపోకలు సాగిస్తున్నారు ఈ కూడలి వద్ద ఎటువంటి సైన్ బోర్డులు గాని స్పీడ్ బ్రేకర్లు గాని లేనందువల్ల ప్రమాదాలకు దారి తీసే ప్రమాదం ఉన్నదని రోడ్డంతా గుంతలు గుంతలు గా ఉండడం వల్ల ద్విచక్ర వాహనదారులకి అదుపుతప్పి యాక్సిడెంట్లు జరుగుతున్నాయని మరియు ఇతర వాహనాలు రాకపోకలకి చాలా ఇబ్బందికరంగా మారాయని ప్రజలు మరియు స్థానికులు ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి స్పందన లేకపోవడంతో రోజు రోజుకి రోడ్డు ప్రమాదాలకి దారి తీసే అవకాశం ఉందన్నారు రానున్న రోజుల్లో గంగాపూర్ జాతర కు ఇదే రోడ్డు గుండా రాకపోకలు సాగిస్తారు కాబట్టి ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డు పనులు సైన్ బోర్డులు స్పీడ్ బ్రేకర్లు త్వరితగతిన పూర్తి చేసి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు

# నేషనల్ కళారత్న అవార్డును అందుకున్న రాజుకువందనం

## -శాలువాతో సన్మానించిన డాక్టర్ మెడికల్ షాప్ యాజమాన్యం.



అక్షర విజేత ,మహాదేవపూర్:
బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కళా రత్న అవార్డును మిడిదొడ్ల రాజు అందు కున్నారు. మహారాష్ట్రలోని పూణే పట్టణంలో జరిగిన బహుజన సాహితీ నేషనల్ అవార్డ్స్ ప్రధానోత్సవం లో సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ఇబ్రహీం పల్లి. గ్రామానికి చెందిన మిడిదొడ్ల రాజుకి జాతీయ కళా రత్న అవార్డు అందుకున్నట్లు తెలిపారు. రాజు తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో సకలజనుల సమ్మెలో ధూమ్ దాంతో తనదైన శైలిలో తెలంగాణ ఏర్పాటు కోసం ఆట పాట మరియు మాటలతో ఉద్యమానికి తోడ్పడినట్లు తెలిపారు. నేషనల్ కళా రత్న అవార్డు గ్రహీత రాజు ను సన్మానించిన కాటారం డాక్టర్స్ మరియు మెడికల్ షాప్ యాజమాన్యం.బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కాన్ఫరెన్స్లో కాటారం మండలం ఇబ్రహీం పల్లి గ్రామానికి చెందిన మిడిదొడ్ల రాజు నేషనల్ కళారత్న అవార్డు అందుకున్న సందర్భంగా కాటారం డాక్టర్స్ మరియు మెడికల్ షాప్ యాజమాన్యం శాలువాతో సత్కరించి రాజు కళా రంగంలో చేసిన సేవలను కొనియాడడం జరిగినది. ఇట్టి సమావేశంలో కెమిస్ట్ డ్రగ్గిస్ట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ రామకృష్ణ మరియు సురేష్ బాలాజీ సమ్మయ్య భార్గవి రాజు డాక్టర్ బండి శ్రీనివాస్ డాక్టర్ రఫీ డాక్టర్ కుమారస్వామి డాక్టర్ లింగమూర్తి డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది.

## గిరిజన బాలికను హత్య చేసిన వారిని వెంటనే శిక్షించాలి.

**తెలంగాణ గిరిజన సంఘం. జిలా కార్యదర్శి హరి నాయక్ డిమాండ్ చేశారు**

**దోషులను వెంటనే శిక్షించాలి**

**మైనర్ బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలి**



అక్షర విజేత మరిపెడ:- మహబూబాబాద్ జిల్లా, మరిపెడ బంగ్లా మండలం, ఎల్లంపేట గ్రామ పరిధిలో లక్ష్మీ తండా కు చెందిన నిరుపేద గిరిజన కుటుంబం హైదరాబాదుకి వలస వచ్చింది. మియాపూర్ పరిధిలో ఏటిగడ్డ తండా దగ్గర నివాసం ఉంటూ కూలి పని చేసుకుంటూ జీవన ం సాగిస్తున్నారు. బానోత్ నరేష్ కుమార్తె బి. వసంత (12) సంవత్సరాలు తేదీ07.06.2024న ఉదయం చాక్లెట్ కోసమని కిరాణం దుకాణం కి వెళ్ళింది. అప్పటి నుంచి ఇంటికి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ చుట్టుపక్కల హైదరాబాదులో వెతికారు ఎక్కడ కనిపించలేదు చివరికి 14.6.2024 శుక్రవారం ఉదయం 9:30 కి ఆ ప్రాంతంలో ఉన్నటువంటి చెత్తకుప్పలు పాపను అత్యాచారం చేసి హత్య చేసి తగలబెట్టిన దృశ్యం కొంతమంది చూసి సమాచారమిచ్చారు. అప్పటికి పాప బతికి ఉందని ఉత్సాహముతో అక్కడికి వెళ్లిన తల్లిదండ్రులు శవమయి కనిపించడంతో అరణ్య రోధనాతో ఏడుపులు మొదలుపెట్టడంతో చుట్టుపక్కల వాళ్ళు గుమ్మిగూడారు. పాప మిగతా జీవితం పడి ఉండడంతో అయ్యో పాపం అని హితో బోధించారు. సరైన టైంలో పోలీసులు ప్రయత్నం చేసి ఉంటే తమ పాప బ్రతికి ఉండేదని వాళ్లు అన్నారు అక్కడ సీసీ కెమెరా లేవని నిర్లక్ష్యంతో సమాధానం చెప్పి వదిలించుకున్నారు. చివరికి తల్లిదండ్రులు మూఢనమ్మకంతో మంత్రాల దగ్గర సాములతో వెళ్లి తమ బాధను వెళ్ళబోసుకున్నారు. వారు మీ పాప బతికే ఉందని ఇతబోదన చేశారు తప్ప చివరికి పాప మిగలలేదు తక్షణమే వసంత కుటుంబానికి ఆర్థికంగా ఆదుకొని దుండగులను తక్షణమే పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని దానికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ నాయకులు కిషన్ నాయక్ దేవా నాయక్, గ్రామస్తులు అనిత, వీరన్న తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## మొరం తరలిస్తున్న టిప్పర్ను పట్టుకున్న పోలీసులు



అక్షర విజేత మోర్తాడ్ : నియోజకవర్గం లో గల మండల కేంద్రమైన బాల్కొండ మండల కేంద్రంలో రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండానే విచ్చలవిడిగా మొరం కొనసాగుతుందని విశ్వాస సమాచారం మేరకు అర్ధరాత్రి బాల్కొండ పోలీసులు అక్రమంగా మొరం తరలిస్తున్న ప్రాంతానికి వెళ్లగా, అక్కడ కొన్ని వాహనాలు తప్పించుకుపోయాయి. అక్రమంగా మొరం తరలిస్తున్న ఒక టిప్పర్ వాహనంను బాల్కొండ పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. 12 గంటలు దాటిన స్థానిక తాసిల్దార్ కు పట్టుకున్న టిప్పర్ విషయం సమాచారం అందకపోవడం విడ్డూరంగా ఉంది. ప్రస్తుతం అక్రమంగా తరలిస్తున్న మొరం టిప్పర్ పట్టుకున్న టిప్పర్ పై శాఖపరమైన చట్టపరమైన చర్యలు రెవెన్యూ అధికారులు తీసుకుంటారా, లేక పోలీసులు తీసుకుంటారా, లేక కోర్టుకు పంపిస్తారా అనేది మండలంలో చర్చనీయంగా మారింది. అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్ను పట్టుకున్న పోలీసులుతాసిల్దార్ కు సమాచారం అందించారా, ఒకవేళ అందిస్తే రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం జరిగిందా, అనే అనుమానాలు మండలంలో చర్చనీయంగా మారింది. ఏది ఏమైనా రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, కారణంగానే అక్రమ మొరం, అక్రమ ఇసుక, కొనసాగుతున్నప్పటికీ, ఒకరిద్దరూ అధికార పార్టీ నాయకుల పైరవీల మేరకే అక్రమ మొరం, ఇసుక జోరుగా కొనసాగుతున్నట్లు సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఏది ఏమైనా అధికారులు ఎలా స్పందిస్తారు అని వేచి చూస్తున్నారు.

# ఘనంగా మర్రి రాఘవయ్య జన్మదిన వేడుకలు.

## రక్తదాన శిబిరం నిర్వహించిన కార్మికులు.



బోనకల్ జూన్ 15 అక్షర విజేత : ఎన్ ఎఫ్ ఐ ఆర్ జనరల్ సెక్రటరీ మరియు ఎస్ ఇ ఆర్ ఇ ఎస్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య 89 వ పుట్టినరోజు జన్మదిన వేడుకలు మధిర బ్రాంచ్ కార్మికులు ఆధ్వర్యంలో బోనకల్ రైల్వే స్టేషన్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ విజయవాడ వారు నిర్వర్తించిన రక్తదాన శిబిరానికి సుమారు 50 మంది కార్మికులు హాజరై ప్రియతమ నాయకుడు మర్రి రాఘవయ్య ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, పలువురి జీవితాలను నిలబెట్టడానికి ముఖ్యమైన రక్తాన్ని వారు దానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.డి. ఏ.ఎన్ మధిర మరియు భద్రాచలం రోడ్ సెక్రటరీ జేమ్స్ పాల్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో మధిర బ్రాంచ్ సెక్రటరీ అనిల్ కుమార్ మరియు చైర్మన్ కాశిరెడ్డి మిగిలిన ఆఫీస్ బేరర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది

## విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది,ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



అక్షర విజేత మరిపెడ:-
విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ, ప్రజలు, జంతువుల ప్రాణాలు రక్షించేందుకు అప్ర మత్తంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రమాదాల నివారణ కోసమే అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నామని విద్యుత్ శాఖ మహబూబాబాద్ టెక్నీకల్ డి ఈ సునీత అన్నారు.శనివారంవిద్యుత్శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రమాద నివారణ వారో త్స వాల్లో భాగంగా మరిపెడ విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ సిబ్బందికి అలాగే గాలివారిగూడెం గ్రామంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. తగిన సూచనలు సూచించారు.దగ్గరలో కాని, మీ ఇంట్లోగాని, పొలాల వద్ద గాని, తడి చేతులతో విద్యుత్ పరికరాలను తీగలను ముట్టుకోవద్దన్నారు.ముఖ్యంగా బట్టలు ఆరేసే దండెంలకు విద్యుత్ వైర్లు తాకకుండా చూసుకోండి, విద్యుత్ ప్రవహిస్తున్న వైర్లకు ఎలాంటి అతుకులు లేకుండా చూసుకోండి, ఒక వేళ అలాంటి అతుకులున్న వైర్లను వెంటనే అనుభవం ఉన్న ఎలక్ట్రీషియన్ తో సరి చేయించాలన్నారు. ఆరుబయట ఉన్న విద్యుత్ స్తంభాలను తాకావద్దని, పశువులను స్తంభాలకు కట్ట కూడదని,వర్షంలో రైతులు ట్రాన్స్ఫార్మర్ల దగ్గరికి వెళ్లవడవద్దని, మీ యొక్క స్టార్టర్ డబ్బాలను నీటిలో తడవకుండా పైకి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సబ్ డివిజన్ ఎడిఈ లోక్ నాద్ రెడ్డి,ఏఈ పావని ,సబ్ ఇంజనీర్ మహమూద్,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్, లైన్ ఇన్స్పెక్టర్, లైన్ మెన్లు, విద్యుత్ సిబ్బంది,పాల్గొన్నారు.

## హత్నూర మహిళా సంఘానికి రాష్టస్థాయి ఉత్తమ అవార్డు




అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
హత్నూర మండల కేంద్రమైన హత్నూర గ్రామైక్య సంఘానికి బ్యాంక్ లింకేజీ రుణాల పంపిణీలో రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు వరించిందని హత్నూర గ్రామ సంఘం సభ్యులు పేర్కొన్నారు.2023-24సంవత్సర కు గాను సెర్ప్ కార్యక్రమంలో బ్యాంక్ లింకేజీ లో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగను ఉత్తమ సంఘంగా ఎంపిక చేశారని ,శనివారం హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం లొ నిర్వహించిన కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, సందీప్ కుమార్, ఈ అవార్డును హత్నూర గ్రామ ఐక్య సంఘం బాధ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెల్ఫ్ సీఈవో అనిత రామచంద్రన్, గ్రామ ఐక్య సంఘం అధ్యక్షురాలు కే.రాణి కార్యదర్శి అపర్ణ, ఐ కె పి.సి సి మహేష్,వివో ఏ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
ఆదివారం జూన్ 16,2024

## ఉత్తమ అవార్డు అందుకున్న చిట్టి దేవేందర్ రెడ్డి



కొండపాక జూన్15అక్షరవిజేత
ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చిట్టి దేవేందర్ రెడ్డి కి ఉత్తమ డిసిసిబి అవార్డు అందుకున్నారు. కొండపాక మండలానికి చెందిన ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్గా ఉన్న చిట్టి దేవేందర్ రెడ్డి డిసిసిబి బ్యాంకుకు చేసిన సేవలకు మరియు మహిళా సహకార సంఘాలకు అత్యధిక రుణాలు మంజూరు చేసినందుకుగాను బ్యాంకు ను అభివృద్ధి పథంలో నడిపించినందుకుగాను పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క ఉత్తమ డిసిసిబి అవార్డు ను అందించడం జరిగింది. అనంతరం జిల్లా మంత్రి అయినా దామోదర్ రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో సీఈవో శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు

## రఘునందన్ రావు సిద్ధిపేటకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. సిద్దిపేట ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే రఘునందన్ రావుకు ఇక్కడ కూడా ప్రోటోకాల్ లేకుండా పోతుందన్నారు. ఒక కలెక్టర్ గా ప్రాజెక్టుల కోసం భూమి సేకరిస్తే అది వెంకట్రాంరెడ్డి తన సొంతానికి తీసుకున్నట్లుగా రఘునందన్ రావు ఆరోపించడం తన అవివేకమన్నారు.

## జంట హత్య కేసును చేధించిన నర్సాపూర్ పోలీసులు

### నర్సాపూర్ సర్కిల్ కార్యాలయంలో డిఎస్పి వెంకట్ రెడ్డి ప్రెస్ మీట్



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
నర్సాపూర్ లోని రాయరావు చెరువుకింద దొరికిన జంట హత్యల కేసును నర్సాపూర్ పోలీసులు చేదించారు. ఈ విషయమై తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి నర్సాపూర్ సర్కిల్ ఆఫీసులో నిందితుని వివరాలు హత్య జరిగిన విషయాలపై విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. హత్నూర మండలం సాదుల నగర్ గ్రామానికి చెందిన చాకలి లక్ష్మణ్ తండ్రి కిష్టయ్య వయస్సు (38) సంవత్సరాలు తేదీ 19.05.2024 రోజున రాత్రి రెండు గంటల సమయంలో తాను కిరాయికి ఉంటున్న రూములో రాత్రి రెండు గంటల సమయం వరకు మేలుకొని ఉండి రెండు గంటలకు తల్లి తండ్రిని పడుకున్న తర్వాత గొంతు నూమిలిమి చంపాడని తూప్రాన్ డిఎస్పి వెల్లడించారు. తల్లిదండ్రులను చంపిన తర్వాత నర్సాపూర్ లోని రాయరావు చెరువు కింద గల పొదల చాటున పడవేసి తనతో పాటు తెచ్చిన పెట్రోల్ తో తగలబెట్టాడని తెలిపారు. ఇకపోతే గత కొన్ని రోజుల క్రితం సాధుల్ నగర్ లోని తన సొంత భూమిని కిష్టయ్య అమ్మి తన ముగ్గురు కొడుకులు, కూతురికి, భార్య భర్తలు ఇరువురికి భూమి అమ్మగా వచ్చిన డబ్బులు తీసుకోగా ఆ డబ్బులతో లక్ష్మణ్ కారు కొనుక్కొని ఫైనాన్స్ చేపియడంతో అప్పుల బారిన పడ్డాడని నిందితుడు ఇంటరాజేషన్లో తెలిపాడని డీఎస్పీ వెంకటరెడ్డి పేర్కొన్నారు. నిందితుడు లక్ష్మణ్ కారు ఫైనాన్స్ ఆఫీస్ వారు డబ్బుల కోసం ఒత్తడి చేయడంతో అప్పు తీర్చడం కోసం తల్లిదండ్రులను పలుమార్లు బ్రతిమలాడిన డబ్బులు ఇవ్వకపోవడంతో నెల 19వ తేదీన అర్ధరాత్రి రెండు గంటలకు తల్లిదండ్రులను గొంతు నులిమి చంపానని నిందితుడు ఒప్పుకున్నాడని తెలిపారు. నిందితుడు లక్ష్మణ్ తల్లి వద్ద ఉన్న మూడు తులాల బంగారం కోసమే తల్లిదండ్రులను చంపానని తెలిపడని పేర్కొన్నారు.నిందితుడు లక్ష్మణ్ పై %ఱజూ౨% 307,302 379 పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచామని తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి, నర్సాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుష్ప రాజ్, కానిస్టేబుళ్లు ఉపేందర్, శ్రీకాంత్, పోచయ్య

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన వీడీసీ సభ్యులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ
నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ ఏలాలవాడ గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు గంగాధర్ పాఠ్య పుస్తకాలు పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు గంగాధర్ విద్యార్థిని, విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులు ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చిన వెంటనే సకాలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, చూస్తున్నాను దుస్తులను సకాలంలో సరఫరా చేసి విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. అతి తొందరగా పుస్తకాలను పంపిణీ చేయడం హర్షదయానికం అని అన్నారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయ, ఉపాధ్యాయ బృందం, ప్రభుత్వ పాఠశాలకు ఎటువంటి సదుపాయాలు కావాలన్న మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కి విన్నవించాలని తమ వంతు పాఠశాల అభివృద్ధికి విద్యార్థులు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా, ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా బోధనలతో పాటు, ఉచిత భోజనం, ఉచిత దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ప్రతితల్లిదండ్రులు తమ పిల్లలను ఇప్పటికైనా ప్రైవేటు పాఠశాలల నుండి పంపకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయురాలు సరోజ దేవి, శైలజ, గ్రామ కమిటీ ఛైర్మెన్ జక్కం అశోక్, వైస్ చైర్మన్ నూతుల రాజేందర్, క్యాషియర్ దదివే అశోక్, సెక్రటరీ పుప్పాల రాజ్ విఠల్, కడపటి రాజేశ్వర్, హరీష్ గౌడ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన జర్నలిస్టులు

**-జర్నలిస్టులకు ఉన్నటువంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది..!!**

**-మీకు ఎలాంటి సమస్యలు ఉన్న నేను మీకు తోడుగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది..!!**



అక్షర విజేత వీపనగండ్ల:
ఉమ్మడి జిల్లా క్యూ గ్రూప్ మీడియా బ్యూరో చీఫ్ ఆవుట రాజశేఖర్,క్యూ గ్రూప్ రిపోర్టర్ జెట్టి సూర్యనారాయణ,అక్షర విజేత రిపోర్టర్ శశిధర్ గౌడ్, శనివారం నాడు సామాన్య కుటుంబంలో పుట్టి అనునిత్యం పోరాటాలు చేసి ఎమ్మెల్సీగా గెలిచిన తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనతో సంభాషిస్తుండగా జర్నలిస్టులకు ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని కోరడం జరిగింది. చెప్పిన వెంటనే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జర్నలిస్టులకు ఉన్నటువంటి సమస్యలను పరిష్కారం విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇవ్వడం జరిగింది.

## సునీల్ కుమార్ రెడ్డిని కలిసిన గోనుగుప్పుల వీడిసి సభ్యులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలంలోగల గోనుగొప్పుల గ్రామానికి చెందిన గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల విడిసి సభ్యుల నూతన కార్యవర్గం ఏర్పడగా తమ గ్రామా అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు మంజూరు చేసే విధంగా కృషి చెయ్యాలని గోనుగుప్పుల గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కి విన్నవించారు. గ్రామ అభివృద్ధి కోసం తాను జిల్లా ఇన్చార్జ్ మంత్రి, సీఎంరేవంత్ రెడ్డిప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి గ్రామ అభివృద్ధికి తన తన వంతు సహకారం ఉంటుందని, అభివృద్ధి లక్ష్యంగా తనవంతు కృషి చేస్తానని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తమ కమిటీ సభ్యులే కాకుండా గ్రామం మొత్తం కాంగ్రెస్ పార్టీ బాల్కొండ ఇన్చార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలుస్తామని గోనుగుప్పుల గ్రామ అభివృద్ధి సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు వంజరి శంకర్,ఉపాధ్యక్షుడు రాజన్న, రైటర్ నర్సయ్య, క్యాషియర్ భోగాన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోజా గౌడ్, చరణ్ గౌడ్, బోజ రెడ్డి, బోడ గంగాధర్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల మాత్రల పంపిణీ పై అవగాహన





అక్షర విజేతబీ మరికల్/ధన్వాడ
మరికల్‌బీ మండల వనరుల కేంద్రం వద్ద శనివారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నులిపుురుగుల నివారణ మాత్రల పంపిణీ పై మండలంలోని పాఠశాల ల ఉపాధ్యాయు లకు వైద్య సిబ్బంది అవగాహ న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి హెచ్ సి వైద్యులు కిరిటి మరియు హర్షిత మాట్లాడుతూ ఈనెల 20 న నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పాఠశాలలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ పై అవగాహన కల్పిస్తూ తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి నాగరత్నమ్మ , కన్మనూరు ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాల నారాయణ గౌడ్ , పెద్ద చింతకుంట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ గౌడ్ , మండల వనరుల కేంద్ర సిబ్బంది శ్రీ ప్రవీణ్ కుమార్ , శివకుమార్ , అరుణ మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.పురుగుల నివారణ మాత్రల పంపిణీ పై మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులకు వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే విశ్వకర్మలను గుర్తించాలి

**-చట్టంలో మార్పులు రావాలి**

**-అక్రమ దొంగ బంగారం కేసుల పేరిట పోలీసులచేత స్వర్ణకారులకు వేధింపులు నిలిపివేయాలి**

**-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చట్టంలో మార్పులు తేవాలి**

**-చేతివృత్తిని నమ్ముకుని జీవనం సాగించే వారిని ప్రభుత్వం ఆదుకోవాలి**



నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి మండలంలో స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు కొండోజు నరసింహ చారి, మీడియా సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు పుట్టుకతో మొదలుకొని మనిషి మరణించే మరణానంతరం వరకు మనం నిత్యం ఉపయోగించే ప్రతి పరికరాలు వస్తువులు విశ్వకర్మలు తయారుచేసినవే,కానీ కొన్ని పెద్ద పెద్ద కార్పొరేట్ మార్వాడి షాపులు వచ్చి అన్ని రంగాలలో రాణిస్తూ మా కులవృత్తులు దెబ్బ తినే విధంగా ప్రతి ఒక్క వస్తువు షాపులలో అమ్మకాలు చేస్తూ మా పొట్ట కొడుతున్నారు, మా పైన ఒక వైపు మార్వాడీల దాడి, మరోవైపు అక్రమ దొంగ బంగారం కేసుల పేరిట పోలీసుల వేధింపులు, కర్రపని చేసుకుని జీవనాధారం సాగించే వడ్రంగి వారికి అటవీ శాఖ అధికారుల చేత కలిగే ఇబ్బందులపై మాట్లాడుతూ ఇట్టి సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకే ఈ నెల 18 మంగళవారం రోజున హైదరాబాద్లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నరసింహ చారి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ప్రెస్ మీట్ ద్వారా తెలియజేశారు, ఇట్టి రిలే నిరాహార దీక్షకి ప్రతి ఒక్క విశ్వకర్మ సోదరుడు హాజరై విజయవంతం చేయాలని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల స్వర్ణకార సంఘం అధ్యక్షులు బ్రహ్మచారి, రాందాస్ చారి, శ్రీనివాస్ చారి, నాగరాజు చారి, శ్రీనివాస్ చారి, విజయ్ చారి,గోవర్ధన్ చారి,మనుమయ సంఘం అధ్యక్షులు వడ్ల రాములు చారి, దశరథ చారి, శ్యాములు చారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్ మన చౌదరి

కొండపాక జూన్15అక్షరవిజేత
కొండపాక గ్రామంలో విశిష్ట గాంచిన 820 ఏళ్ల నాటి శ్రీ రుద్రేశ్వరఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి. కలెక్టర్ మను చౌదరికి స్వాగతం పలికిన ఉమ్మడి కొండపాక మండల ఎంపీపీ మంచాల అనసూయ కనకరాములు మరియు గ్రామ తాజా మాజీ సర్పంచి చిట్టి మాధురి మరియు ఎంపీటీసీ ఆరుట్ల లక్ష్మి కనకయ్య మరియు గ్రామ నాయకులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కొండపాక మండల ఎంపీపీ మంచాల అనసూయ కనకరాములు మరియు గ్రామ తాజా మాజీ సర్పంచి చిట్టి మాధురి మరియు ఎంపీటీసీ ఆరుట్ల లక్ష్మి కనకయ్య మరియు గ్రామ నాయకులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సెవెన్ హార్ట్స్ ఎన్జీవో ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ తయారీ




అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ సెవెన్ హార్ట్స్ ఎన్జీవో ఆధ్వర్యంలో చిన్న మల్లారెడ్డి గ్రామంలో సీడ్ బాల్స్ తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ఫౌండర్ జీవన్ నాయక్ పాల్గొని సీట్ బాల్ తయారీ గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని సీడ్ బాల్స్ తయారీ చేయడం జరిగిందని, త్వరలో ఈ సీడ్ బాల్స్ ను అటవీ ప్రాంతాల్లో వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ప్రతినిధులు పవన్ కళ్యాణ్, మౌనిక, సమీనా, పూజా, శ్రీను, మహిళలు పాల్గొన్నారు.

**అందరూ పత్రికా మిత్రులకు తెలియజేయునది ఏమనగా గృహ జ్యోతి పథకమునకు సంబంధించి జీరో బిల్స్ రాని వారు (బషీరాబాద్ మండల గ్రామ పంచాయతీలకు చెందిన వారు) బషీరాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రం నందు అప్లై చేసుకొనగలరు.**

అప్లై చేసుకొనుటకు ఈ క్రింది సమాచారంతో రాగలరు
1. గత ప్రజాపాలనలో అప్లై చేసుకున్న రిసిప్ట్, తప్పనిసరి కాదు
2. ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ
3. రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీ
4. కరెంట్ బిల్ జిరాక్స్ కాపీ
5. గ్యాస్ బుక్ జిరాక్స్ కాఫీ
6. కుటుంబ యజమాని లేదా కుటుంబ సభ్యుడు మొబైల్ ఫోన్ తో రావాలి డాటా అప్డేట్ చేసినప్పుడు వారికి ఓటిపి నంబర్ వస్తుంది... ఆ ఓటీపీ నంబర్ ద్వారా వారి డాటా అప్లికేషన్ ఓపెన్ అవుతుంది..

ధన్యవాదములు??????

శ్రీమతి కరుణ అజయ్ ప్రసాద్, ఎంపీపీ బషీరాబాద్

## కామాంధుడిని శిక్షించాలి.....



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–
కోమరంభీం జిల్లా దహేగాం మండలానికి చెందిన ఆరేళ్ల చిన్నారి సహస్రాని అత్యాచారం చేసి చంపిన కామాంధుడిని వెంటనే ఉరి తీయాలని కాగజ్ నగర్ పట్టణం లోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించిన భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు బిజెపి నాయకులు కార్యకర్తలు

## నూతన వధువులను ఆశీర్వదించిన శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత నాదెండ్ల

చిలకలూరిపేట నియోజకవర్గం,నాదెండ్ల గ్రామం నందు తానికొండ రాజారావు కుమారుడు వీరయ్య వివాహమునకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన చిలకలూరిపేట శాసన సభ్యులు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు

## గృహ జ్యోతి పథకమునకు సంబంధించి జీరో బిల్స్ రాని వారు

### గ్రామ పంచాయతీలకు చెందినవారు మండల పరిషత్ కార్యాలయంలో,

### మున్సిపాలిటీ పరిధిలోని వారు మున్సిపాలిటీ కమీషనర్ కార్యాలయం



అక్షర విజేత,తాండూర్
తాండూర్ నియోజకవర్గ%శీ% మున్సిపాలిటీ మరియు మండల కేంద్రంలో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి గృహ జ్యోతి పథకమున కు జీరో బిల్స్ రాని వారుకి ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రం నందు దరఖాస్తు చేసుకున్నటకు శనివారంతాండూర్ డివిజన్ విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు
ఈ క్రింది సమాచారంతో రాగలరని తెలిపారు.
1. గత ప్రజాపాలనలో అప్లై చేసుకున్న రిసిప్ట్, తప్పనిసరి కాదు. 2. ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ
3. రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీ. 4. కరెంట్ బిల్ జిరాక్స్ కాపీ. 5. గ్యాస్ బుక్ జిరాక్స్ కాఫీ. 6. కుటుంబ యజమాని లేదా కుటుంబ సభ్యుడు మొబైల్ ఫోన్ తో రావాలని డాటా అప్డేట్ చేసినప్పుడు వారికి ఓటిపి ఓటీపీ నంబర్ ద్వారా వారి డాటా అప్లికేషన్ ఓపెన్ అవుతుందన్నారు. తెలిపారు

## సైబర్ నేరాలపై జాగ్రత్త వహించండి : ఎన్. ఐ.మధుబాబు. కొత్త లింకు లు ఓపెన్ చేయకండి.




బోనకల్ జూన్ 15 అక్షర విజేత : సోషల్ మీడియాలో వచ్చే అన్ని లింకులను ఓపెన్ చేయవద్దని బోనకల్ ఎస్సై కడగండ్ల మధుబాబు సూచించారు. శనివారం సైబర్ నేర గాళ్ళు కొన్ని సోషల్ మీడియాలలో ఎస్.బి.ఐ.రివార్డ్ యాప్ పేరు తో మీద కొన్ని లింకు లు హల్ చల్ చేస్తున్నాయని ఆ లింక్ ఓపెన్ చేయడం వలన మీ ఖాతా లోని డబ్బులు ఖాళీ అవుతాయని,కావున ప్రజలందరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## గౌరారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పలకల పంపిణీ





అక్షర విజేత పిట్లం.
కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు పలకలు పంపిణీ చేసిన ప్రధానోపా ధ్యాయు లు శంకర్ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలందరికి పాఠశాలలో చేర్పించేలా విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి సార్ మధుసూదన్ సార్ అబ్దుల్ రజాక్ సార్, భరత్ భాయ్ మేడం, సంధ్యారాణి మేడం, ఎం సంధ్య ఎస్ఎంసి చైర్మన్ కొండ్ర గంగామణి కమిటీ సభ్యులు రేంజర్ల మైసయ్య దొడ్ల నర్సింలు నాయకులు మహేష్ గుప్తా గ్రామ ప్రజలు దొడ్ల నరసింహులు కుమ్మరి రమేష్ కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు .

## రాష్ట్ర డిప్యూటీ సీఎం జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జహీరాబాద్ ఎంపీ సురే ఓష్ షేట్కార్



అక్షర విజేత కామారెరెడ్డి బ్యూరో/నిజాంసాగర్
రాష్ట్ర డిప్యూటీ సీఎం జన్మదినం సందర్భంగా శనివారం రోజున జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ ఈరోజు హైదరాబాద్ వెళ్లి రాష్ట్ర డిప్యూటీ సీఎం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారి స్వగృహం లో వారి జన్మదిన సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్ గారూ వారిని మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అదేవిదంగా జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ గా భారీ మెజారిటీ తో విజయం సాధించినదూకుగాను సురేష్ షేట్కార్ గారికి అభినందించారు
వారితో పీకే రావు, నవీన్

## అబ్దుల్ రైమాన్ కుటుంబాన్ని పరామర్శించిన నిజాం సాగ ర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లికార్జున్



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో /నిజం సాగర్
కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన, అబ్దుల్ రెహమాన్ అనే వ్యక్తి నిన్న సాయంత్రం మరణించడంతో అతని కుటుంబాన్ని పరామర్శించారు నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లే మల్లికార్జున్ వడ్డేపల్లి మాజీ సర్పంచ్ ప్రజా పండరి వారి కుటుంబానికి శనివారం పరామర్శించారు

## గిరిజన బిడ్డకు న్యాయం జరిగేనా...?



అక్షర విజేత మరిపెడ:–
మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం లో గిరిజన యువతిపై జరిగిన అత్యాచారానికి నిరసనగా గిరిజన యువకులు నాయకులు కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు ఎల్లంపేట గ్రామ పరిధిలోని లక్ష్మ తండాకు చెందిన ఒక నిరుపేద కుటుంబం హైదరాబాద్, మియాపూర్, నడిగడ్డ తండా లో మైనర్ బాలిక వసంత పై అత్యాచారం ఆ పై హత్య ఆ పై దగ్ధం హైదరాబాద్ నడి బొడ్డు మీద మియాపూర్ నడి గడ్డ తండా లో ఘోర విషాదం శుక్రవారం రోజున అదృశ్యం అయిన బాలికపట్టించుకోని మియాపూర్ పోలీసు యంత్రాంగం ఈనెల 14 శుక్రవారం ఉదయం 9:30 గంటలకు హత్యాచారం చేయబడి చంపబడ్డ వసంత ఆ పై పాప దేహం నిప్పు పెట్టి తగలబడిన వైనం అదృశ్యం అయిన ప్రదేశానికి కేవలం 100 మీటర్ల దూరం లో మైనర్ బాలిక వసంత కాలిపోయిన మృత దేహం లభించింది నిరుపేద గిరిజన కుటుంబం ఎలాగైనా సరే దోషులను కఠినంగా శిక్షించి వసంతకు న్యాయం చేయాలని గిరిజన యువకులు స్థానికులు అంతా డిమాండ్ చేశారు



అక్షర విజేత NEWS

విజేత

ఆదివారం జూన్ 16,2024

## పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం కుప్పకంటి గ్రామంలో, పెద్దమ్మ కాడి తండా గ్రామాలలో భీంగల్ ఐకేపీ ఆధ్వర్యంలో విద్యార్థిని,విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా శక్తి మహిళలతో కుట్టించిన విద్యార్థుల ఉచిత దుస్తులను, ఆయా గ్రామాల ఎం.పీ.టీ.సీలు ఐకెపి సిబ్బంది. ఐకెపి సీనియర్ సిసి పూరస్తూ నరేష్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భముగా భీంగల్ మండల ఐకెపి సి.సి. నరేష్, ఎంపీటీసీలు మాట్లాడుతూ భీంగల్ మండలం పెద్దమ్మ కాడి. తండా కుప్పకంటి గ్రామాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారము, జిల్లా కలెక్టర్ మరియు డిఆర్డిఓ ఆదేశాల మేరకు జిల్లా లోని ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు, చదువుతున్న విద్యార్థి ని ,విద్యార్థులందరికీ ఐకెపి మహిళా సంఘ సభ్యుల ద్వారా డ్రెస్సులు కుట్టించి విద్యార్థిని. విద్యార్థులకు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఎంపీటీసీలు చిన్నోళ్ల సుమలత, లక్ష్మి మాట్లాడుతూ ఐకెపి ద్వారా మహిళా సంఘ సభ్యులందరికీ ఉపాధి కల్పించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు అందరికీ దుస్తులు స్వయంగా కుట్టించడం చాలా సంతోషకరమన్నారు. కాంగ్రెస్ నాయకులు నారాయణ, రమేష్, మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా కోసం రైతుల కోసం పెద్దపీట వేయడమే కాకుండా ప్రతి గ్రామంలో పేదవాళ్ళందరికీ విద్యార్థి విద్యార్థులకు డ్రెస్సులు కుట్టించడం చాలా సంతోషమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సిసి పురస్తు నరేష్. ఎంపిటిసిలు చిన్నుళ్ళ సుమలత, రాజేశ్వర్. సికింద్రాపూర్ ఎంపిటిసి లక్ష్మి. కాంగ్రెస్ నాయకులు నారాయణ రమేష్ , లావుడియా. రమేష్. అధ్యక్షురాలు రజిని వివో ఏలు కమల రత్నాకర్ గ్రామ సెక్రెటరీ లు. స్కూల్ హెడ్ మాస్టర్లు. గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్ మన చౌదరి



కొండపాక జూన్15అక్షరవిజేత కొండపాక గ్రామంలో విశిష్ట గాంచిన 820 ఏళ్ల నాటి శ్రీ రుద్రేశ్వరఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి. కలెక్టర్ మను చౌదరికి స్వాగతం పలికిన ఉమ్మడి కొండపాక మండల ఎంపీపీ మంచాల అనసూయ కనకరాములు మరియు గ్రామ తాజా మాజీ సర్పంచి చిట్టి మాధురి మరియు ఎంపీటీసీ ఆరుట్ల లక్ష్మి కనకయ్య మరియు గ్రామ నాయకులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ యువ నాయకుడు కృష్ణ పాటిల్ జన్మదిన వేడుకలు



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ నగరానికి చెందిన బిజెపి యువ నాయకుడు కృష్ణ పాటిల్ (కిట్టు) జన్మదిన ఘనంగా జరిగాయి. తన పుట్టినరోజు పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పొట్టకూటి కోసం వివిధ ప్రాంతాల నుండి వచ్చే వలస కూలీలకు బస్టాండు, రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాలలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కు కూలీలకు తనకు తోచినంత సహాయంగా అన్నదానం నిర్వహించానని ఆయన తెలిపారు. జన్మదినం రోజున నా జన్మదిన వేడుకలను పేద ప్రజల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. వారి అందరి ఆశీర్వాదం నాపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## బాల్కొండ నియోజకవర్గంలో యథేచ్చగా ఇసుక అక్రమ రవాణా



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలో గల ఆయా మండలాల్లో ప్రతిరోజు పగలు, అర్ధరాత్రి అనే తేడా లేకుండా, అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తూ అక్రమ నిలువలు విచ్చలవిడిగా అక్రమ రవాణా దారులు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇటీవల ఏరుగట్ల, బాల్కొండ, మెండోరా, భీంగల్, మండలాల్లో అక్రమ ఇసుక రవాణా, అక్రమ ఇసుక నిల్వలు, మొరం, మట్టి, అక్రమంగా కొనసాగిస్తున్న ఇసుక వాహనాలను తూతూ మంత్రంగా జిల్లా అధికారుల మెప్పు కోసం, ప్రభుత్వం ఒకటి రెండు పట్టుకొని చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. అంతేకాకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తూ, మరియు అభివృద్ధి పనుల ఇసుక పేరుతో ఇసుక తరలిస్తూ ఇసుక డంపులు ఏర్పాటు చేసుకుంటున్నారు. మరికొందరు ఆరితేరిన అక్రమ ఇక్కడ రవాణాల్లో అధికారులకు ఛీక్కకుండా ఉండేందుకై, కొందరు ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగిస్తున్న ఇళ్ళ ముందు ఇసుక నిల్వలు యజమానుల అనుమతితో ఇసుక నిల్వలు ఏర్పాటు చేసుకుంటున్నారు. వారికి అవసరమైనప్పుడు ఇతర ప్రాంతాలకు 10, 12, టైర్ల వాహనాలలో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు అధికారులకు ఇసుక నిల్వాలపై, అక్రమ ఇసుక రవాణ పై, సమాచారం ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదని, ఒకరిద్దరూ అధికార పార్టీకి చెందిన నాయకులు పైరవీలు చేయడం వల్ల గత కొంతకాలంగా వాగుల నుండి, ఒర్రెల నుండి, ఇసుకను ఏదేచ్ఛగా అక్రమంగా తరలిస్తూ నిల్వలు చేసుకుంటు సొమ్ము చేసుకుంటున్నారు. ఎయిర్ గట్ల మండలంలోని పలు గ్రామాలలో ఇసుక అక్రమ రవాణా కొనసాగడమే కాకుండా, పలు గ్రామాలలో ఇతనిలువలు ఏర్పాటు చేసుకొని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు స్థానికులు మండల వాసులు పేర్కొంటున్నారు. మోర్తాడ్ మండలంలో రైల్వే స్టేషన్కు వెళ్లే ప్రాంతంలో రోడ్డు పక్కనే, మరియు మోర్తాడ్ నుండి దోన్ పాల్, గ్రామం కు వెళ్లే రహదారికి అతి సమీపంలో ఇసుక నిల్వలు ఏర్పాటు చేస్తున్నట్లు స్థానికులు లోలోపల చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా పలు ప్రాంతాలలో బస్టాండ్ ప్రాంతంలో ఒక దవఖాన వెనుక ప్రాంతంలో, మోర్తాడ్ నుండి గాన్లపేట్ వరద కాలువ వెంబడి ఇసుక నిలువలు ఉన్నట్లు పలువురు చర్చించుకోవడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం సీ.ఎం. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారంలోకి రావడం, వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం, దీంతో బాల్కొండ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ నాయకులు మరింత ఉత్సాహంతో అభివృద్ధి పనులకు అనతి కాలంలోనే నిధులు తెచ్చి అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అంతేకాకుండా అసెంబ్లీ ఎన్నికల్లో తాను స్వయంగా పోటీ చేసినప్పటికీ, అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తాటిపల్లి జీవన్ రెడ్డి విజయం కోసం ఉమ్మడి జిల్లాలోనే ఏ నియోజకవర్గంలో ఏ నాయకులు, నేత గాని ప్రచారం కొనసాగించినప్పటికీ, పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పట్టు వదలని విక్రమార్కుల్లా ఏ నియోజకవర్గంలో ఎవరు చేయలేని విధంగా ఇతర పార్టీల నుండి ప్రజా ప్రతినిధులు నాయకులను ఆకర్షించుకుంటూ పార్టీలో చేర్చుకోవడం జరిగింది. అంతేకాకుండా పార్లమెంట్ ఎన్నికల్లో పగలు రాత్రి అనే తేడా లేకుండా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి స్వయంగా అన్ని గ్రామాలు పర్యటిస్తూ సభలు సమావేశాలు ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ లోక్సభ అభ్యర్థివిజయం కోసం, ఏ. నియోజకవర్గంలో చేయని విధంగా బాల్కొండ నియోజకవర్గంలో ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి నిరంతరం కృషి చేసి ముందంజలో నిలిచారు. ఇది బాల్కొండ నియోజకవర్గ ప్రజలకు కాకుండా ఉమ్మడి జిల్లా ప్రజలకు కూడా తెలిసిన విషయమే. సీఎం రేవంత్ రెడ్డి పథకాలను, సీఎం ఆకాంక్ష మేరకు, పైరవీలకు తావు లేకుండా అభివృద్ధితోపాటు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారు. అయినప్పటికీ మోర్తాడ్, ఏర్గట్ల, మండలాల్లో ఒకరిద్దరు అధికార పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్ ఇంచార్జ్ నాయకులకు తెలియకుండానే, అధికారులపై పెత్తనం చలాయిస్తూ, అక్రమ ఇసుక మొరం కొనసాగేలా కృషి చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. అంతే కాకుండా అధికార పార్టీ నాయకుడు తన హోదా ఉందని, కాంగ్రెస్ ఇంచార్జ్ నాయకులకు తెలియకుండానే, నాయకుల కు సన్మానాలు చేసి, మెప్పు పొందుతూ అక్రమాలకు పాల్పడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ ఇంచార్జి నాయకులు సైతం ఈ విషయాన్ని కార్యకర్తల ద్వారా తెలుసుకొని అక్రమాలకు, పైరవులకు తావివ్వకుండా ప్రజాలకు పథకాలు అందించేలా కృషి చేయాలని, మరోసారి దందాలకుపైరవులు చేయడం, తనకు అనుకూలంగా లేని నాయకులను తొలగించాలంటూ స్వయంగా ఒక దళిత నాయకుడిని కాంగ్రెస్ పార్టీ హోదా నుండి తొలగించినట్లు మండలంలో చర్చ నియంతంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ ఇంచార్జ్ నాయకులు సునీల్ కుమార్ రెడ్డి విశ్వాసనీయుల ద్వారా ఈ సమాచారం తెలుసుకొని పైరవీలు చేస్తున్న, పార్టీ హోదా నుండి తొలగించడం లాంటి పనులు మానుకోవాలని, ప్రభుత్వ ఆకాంక్ష మేరకు ప్రజలకు పథకాలు అందించేలా సేవలు చేయాలని, మరోసారి ఇలాంటి సంఘటనలు తలెత్తితే సహించేది లేదని హెచ్చరించి సముదాయించి నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా బాల్కొండ నియోజకవర్గం లో కొందరు టిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు అధికార పార్టీలో చేరి, స్థానిక అధికార పార్టీ ఒకరిద్దరూ నాయకుల ప్రోత్సాహంతో అక్రమ ఇసుక రవాణా, మొరం, మట్టి దందాలు జోరుగా కొనసాగుతున్నాయి. అందుకునిదర్శనం ఇటీవల గత 15 రోజుల క్రితం ఆర్మూర్ డివిజన్ ఆర్టిఏ ఆకస్మికంగా మోర్తాడ్ పోలీస్ స్టేషన్ ముందుకు వాహనాల తనిఖీలు చేపట్టగా, అందులో కనీసం లేని, సరియైన కాగితాలు లేని, అగ్రికల్చరల్ చెందిన ట్రాక్టర్లలో ఇసుక తరలించడం, టిప్పర్లలోమట్టి, మొరం తరలిస్తున్న వాహనాలను ఆర్మూర్ డివిజన్ ఆర్టిఏ పట్టుకొని ద్ పోలీస్ స్టేషన్లో అప్పగించారు. అదేవిధంగా ఎయిర్ గట్ల మండలం, బాల్కొండ మండలం పలు మండలాల్లో ఇసుక నిల్వలను, సీజ్ చేయడం ఏరుగట్ల మండల అధికారులు చర్యలు చేపట్టారు.అక్రమ మొరం తరలిస్తున్న ట్రిప్పర్ను బాల్కొండ పోలీసులు పట్టుకోవడం జరిగింది. బాల్కొండ నియోజకవర్గం లో అన్ని మండల కేంద్రాల్లో, అన్ని మండలాల్లో గల పెదబాబు పెద్ద వాగు తీరా ప్రాంతాలలో అధికారుల నిర్లక్ష్యం, మామూళ్ల మత్తులో కొనసాగడం వల్ల, పైరవులమేరకు ఇసుక ఇసుక నిలువలు ఏర్పాటు చేసుకున్నప్పటికీ, అక్రమ ఇసుక రవాణా కొలసాగుతున్నప్పటికీ అధికారులు చూసిన చూడనట్లుగా, తెలిసిన తెలిట్కనట్లు వ్యవహరిస్తున్నారని పదే పదే అధికారంలోకి చెబుతున్నప్పటికీ, అధికారులు మాత్రం తమకు ఏమీ తెలియనట్లుగా వ్యవహరించడం వల్లే అక్రమ దందలు జోరు అందుకున్నాయనే ఆరోపణలు సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఒకపక్క ప్రజాసేవ తో రాజకీయ సేవ ప్రారంభించిన ముత్యాలసునీల్ కుమార్ రెడ్డి, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరి మరింత పట్టుదలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంతో కృషి చేస్తుంటే, మరోపక్క ఒకరిద్దరు అధికారం మాదే కదా అన్న ధీమాలో అక్రమాలకు పైరవీలు చేస్తే నష్టం జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని, ఇప్పటికైనా నాయకులు మేల్కొని, పైరవులకు తావివ్వకుండా, అధికారులపై విత్తనాలు చెల్లాయించకుండా, సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన పథకాలను, కాంగ్రెస్ ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం ముందుకు సాగితే మరో దశాబ్ద కాలం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు ఇసుక నిల్వలను పట్టుకుంటారో, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ ఏ అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తారని ప్రజలు గమనిస్తూ వేచి చూస్తున్నారు.

## బడిబాట కు సరికొత్త ఓరవడి

### ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పిటిసి జోరుక సదయ్య



అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లి, మొగుళ్లపల్లి మండల కేంద్రం, మెట్టుపల్లి ,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం సందర్భంగా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాల్గొని పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన జెడ్పిటిసి, అనంతరం జడ్పిటిసి జోరుక సదయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివితే ఎన్ని విధాలుగా ప్రయోజనం పొందవచ్చు వివరించాలని బడుల పట్ల తల్లిదండ్రులకు ఆకర్షితుల అయ్యేలా ప్రైవేటు పాఠశాలలపై మోజును తగ్గించేందుకు విస్తృత ప్రచారం చేయాలని ఇది మన అందరి బాధ్యత అని ప్రైవేటు పాఠశాలల్లో చేరితే 50,000 నుంచి లక్షన్నర వరకు ఖర్చవుతుంది ఇప్పుడు అది ఆదా చేసే డబ్బును మీ పిల్లల ఉన్నత చదువులకు రానున్న రోజుల్లో పొదుపు మీ డబ్బులు మీ దగ్గరే మీ పిల్లల భవిష్యత్తు మా దగ్గర అంటూ ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. ఉచిత పుస్తకాలు , దుస్తులు ,ఆరోగ్య పరీక్షలు ఉదయం రాగి జావా మధ్యాహ్నం భోజనం రీడింగ్ కారణాల సౌకర్యం డిజిటల్ తరగతి గదులు తదితర వాటిని క్రమం తప్పకుండా అందుబాటులో ఉంచాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల పునర్ వైభవానికి కృషి చేసే బాధ్యత అధికారుల ది మరియు మన మీద ఉన్నదని అన్నారుఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహమ్మద్ హుస్సేన్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు మంద సుధాకర్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మరియు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు

## ఏసీపీ ని కలసిన ఎంఐఎం నాయకులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసి ఆదేశాల మేరకు ఏఐఎంఐఎం సభ్యులు శనివారం అడిషనల్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ను కలిశారు. ఈద్ ఉల్ అజా పండుగను పరస్కరించుకొని ఈ నెల 15 నుండి 19 వరకు రాత్రి వరకు వ్యాపారులకు వ్యాపారం చేసుకొనుటకు అనుమతించాలని, ఆర్టీసి బస్సులను బైపాస్ గుండా మళ్లించాలని వినతి పత్రం అందిచారు. ఈ సందర్భంగా అడిషనల్ కమీషనర్ స్పదిస్తు పండగకు పోలీసులు తమవంతు సహకారాన్ని అందిస్తారని హామినిచ్చారు. అడిషనల్ కమీషనర్ ను కలసిన వారిలో ఏఐఎంఐఎం టౌన్ జిల్లా అధ్యక్షుడు షకీల్ అహ్మద్ ఫాజిల్, డిప్యూటీ మేయర్ ఇద్రీస్ ఖాన్, మహ్మమద్ మునవర్ అలీ, షహబాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

## కొండపోచమ్మ రిజర్వాయర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి



అక్షర విజేత గజ్వేల్ :- కొండపోచమ్మ సాగర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి.ఈ సందర్భంగా కొండపోచమ్మ సాగర్ ఎస్ఇ వేణు కొండపోచమ్మ సాగర్ నిర్మాణ విశేషాలను,ప్రాజెక్ట్ కెపాసిటీ, భూసేకరణ,కాల్వల నిర్మాణ వివరాలను తెలియజేశారు.అంతరం జిల్లా కలెక్టర్ ములుగు మండలంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కొండపోచమ్మ నిర్వాసిత మామిడ్యాల పునరావాస కాలనీని సందర్శించి తాత్కాలికంగా నిర్మించిన ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్వాసితులు తమకు ఇంకా ప్లాట్లు కేటాయించకపోవడంతో ప్రస్తుత నివసిస్తున్న తాత్కాలిక ఇండ్లు నివాసానికి అనుకూలంగా లేవని వర్షం వస్తే ఇండ్లు వూరుస్తాయని,గాలికి పైకప్పులు ఎగిరిపోతున్నాయని, విద్యుత్ సరఫరా కూడా సరిగా లేదని జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పునరావాస కేంద్రం వద్ద ప్రధాన రహదారికి దగ్గరలో ఉన్న ప్రభుత్వ స్థలంలో లేఅవుట్ చేసి మామిడ్యాల గ్రామానికి చెందిన 37 కుటుంబాలతో పాటు ఇతర గ్రామాలకు చెందిన నిర్వాసితులకు ఉపయోగపడేలా వంద ప్లాట్లను సిద్ధం చేయాలని గజ్వేల్ ఆర్డిఓ బన్సీలాల్ మరియు ములుగు తాసిల్దార్ ప్రవీణ్ ను ఆదేశించారు.వారితో పాటు ఆర్డీవో బన్సీ లాల్,ఎస్ ఈ వేణు,వివిధ అధికారులు ఉన్నారు.

## జగన్ మద్యం అక్రమాలు, అరాచకాలపై లోతైన దర్యాప్తు అవసరం: ప్రత్తిపాటి ముఖ్యమంత్రి చంద్రబాబుకు... ప్రత్తిపాటి పుల్లారావు శుభాకాంక్షలు



అక్షర విజేత చిలకలూరిపేట

మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మద్యం అక్రమాలు, అరాచకాలపై లోతైన దర్యాప్తు అవసరం అన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. కేవలం తన అక్రమార్జన కోసం లక్షలమంది ప్రజల ఆరోగ్యాల్ని బలిపీఠంపైకి నెట్టి దుర్మార్గాలకు తగిన శాస్తి జరిగి తీరాలని ఆయన ఆకాంక్షించారు. ఇదే సమయంలో అయిదేళ్లుగా రాష్ట్ర ప్రజల ఆరోగ్యాలు గుల్ల చేసిన జే-బ్రాండ్ మద్యం దుష్పరిణామాలపై గ్రామగ్రామంలో అధ్యయనాలు చేయించి తగిన దిద్దుబాటు చర్యలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు. శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్తిపాటి పుల్లారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి, తొలి 5 సంతకాలతోనే రాష్ట్రవ్యాప్తంగా సంబరాల వాతావరణం తీసుకొచ్చిన చంద్రబాబుకు ఆయన పుష్పగుచ్ఛం అందించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల పునఃప్రారంభం, యువతలో నైపుణ్య గణనకు సంబంధించిన 5 దస్త్రాలపై చంద్రబాబు చేసిన తొలి అయిదు సంతకాలు రాష్ట్ర గతిని మార్చ బోతున్నాయన్నారు. ఆర్థికంగా సవాళ్లున్నా ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే దిశగా తీసుకు న్న ఆ సాహసోపేత నిర్ణయాలతో అన్నివర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు ప్రత్తిపాటి. ఈ నిర్ణయాల ద్వారా సీఎం అంటే ప్రజా సేవకుడు చంద్రబాబు చాటి చెప్పారని కితాబి చ్చారు. అయిదేళ్ల క్రితం ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలు పెట్టిన సైకోకు, మొదటిరోజే ప్రజల మనసులు చూరగొన్న సంక్షేమ సారథిక మధ్య ఈ తేడాలనూ అందరు గమనిస్తున్నార న్నారు. సామాజిక పింఛన్లు, సంక్షేమం విషయంలో నాడు-నేడూ తెలుగుదేశమే ఛాంపియన్ అని గర్వంగా చెప్పగలుగుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు ప్రత్తిపాటి. రూ.1000 చొప్పున మొత్తంతో పాటు మూడు నెలల బకాయిలు కలిపి జులై-1న 7వేల రూపాయల పింఛను అందుకోబోతున్న అవ్వాతాతల ముఖాల్లో కొత్త వెలుగుల కోసం అంతా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. పెరిగిన పింఛన్లతో ఇప్పటికే వికలాంగులు చెప్పలేని సంతోషంతో ఉన్నారని, పేదల ఆకలి తీర్చేందుకు 100రోజుల్లో అన్ని అన్నాక్యాంటీన్లు పునఃప్రారంభించే దిశగా పార్టీ ఆలోచన చేస్తోం దనీ వెల్లడించారు ప్రత్తిపాటి. మరో రెండున్నర సంవత్సరాల్లోనే రాజధాని అమరావతి నిర్మాణం పూర్తవుతుందని, జగన్ అరాచకాల ప్రక్షాళనకు ల్యాండ్ టైట్లింగ్‌చట్టం రద్దు ప్రారంభం మాత్రమే అని ఆయన అన్నారు.

## మరణించిన వారి కుటుంబాలకు అండగా బీపీ నాయక్.

అక్షర విజేత తల్లాడ:



ఇటీవల దురదృష్టవశాస్తూ మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నేత బీపీ నాయక్ స్థానిక ఎస్సీ కాలనీ ఎస్టీ కాలనీ మరియు బీసీ కాలనీలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను నాయక్ భరోసా బృందంతో కలిసి బీపీ నాయక్ ఆయా కుటుంబాలను పరామర్శించారు. వారి బాధలను విని నాయక్ భరోసా ఆధ్వర్యంలో వారికి నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటారు. మనోధర్యంతో ముందుకు వెళ్లాలని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో బాధ్యతాయుతంగా ప్రస్తుత యువత నడుచుకుంటుందని నాయక్ భరోసా బృందం అంకితభావంతో సేవ మార్గం ఎంచుకున్నారని ఇది అభినందించాల్సిన విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయక్ భరోసా బృందం సభ్యులు సూర్య, గోపి, భరత్, సైదులు, నాగేంద్రబాబు, దుర్గా ప్రసాద్, రమేష్ నాయక్, బాలాజీ, గోపి, తరుణ్, ఉపేంద్ర, హుస్సేన్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## పదవి విరమణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

అక్షర విజేత / గద్వాల



గద్వాల జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కమల కి పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి హాజరయ్యారు. ప్రిన్సిపల్ కమల కి ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఎమ్మెల్యే సతీమణి కి ప్రిన్సిపల్ కి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించారుఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో నర్సింగ్ కాలేజీ ఏర్పాటు కొరకు ఎమ్మెల్యే కేసీఆర్ తో మాట్లాడి ఒప్పించి గద్వాలలో నర్సింగ్ కాలేజీ ను ఏర్పాటు చేసే విధంగా కృషి చేసి తరగతులను నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే కృషితో నర్సింగ్ కాలేజీ సాధించడం జరిగింది దానిని రూపకల్పన చేసి ఎంతోమంది విద్యార్థులను నర్సింగ్ రంగంలో తీర్చిదిద్దడంలో ప్రముఖ పాత్ర ప్రిన్సిపాల్ కి నర్సింగ్ కాలేజీ మొదటినుంచి మూడు సంవత్సరాలు పూర్తయ్య వరకు గద్వాలలో ఎలాంటి పిల్లలకు ఇబ్బంది లేకుండా మంచి ఫ్యాకల్టీతో అన్ని సౌకర్యాలతో ఎక్కడ ఇబ్బంది పడకుండా అన్ని విధాలుగా క్రమశిక్షణ కమిట్మెంట్తో తో నర్సింగ్ కాలేజీలో విద్యార్థులను అన్నివేళలా అండగా ఉంటూ వారుకి ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని విధాలుగా సహకరిస్తూ అమ్మలా నిలవడం జరిగింది. ఇలాంటి ప్రిన్సిపల్ గద్వాలకు రావడం చాలా సంతోషం గద్వాలలో ఇంత మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం జరిగింది వారు పదవీ విరమణ కార్యక్రమం కాదు ఇది గద్వాలలో నర్సింగ్ కాలేజీ అభివృద్ధికి నాంది వేసి సేవలు గద్వాలకు నర్సింగ్ కాలేజ్ కు చాలా అవసరమని ప్రభుత్వంతో మాట్లాడి సేవలను ఈ ప్రాంతంలో ఉపయోగించుకునే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ఉద్యోగి జీవితంలో సర్వసాధారణమైనది పదవి వివరణ కావున మేడం కూడా పదవీ విరమణ పొందిన సమయంలో వారి శేష జీవితం వారి కుటుంబ సభ్యులతో పిల్లా పాపాలతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నా అని తెలిపారు.

**ప్రిన్సిపల్ మాట్లాడుతూ...**

గద్వాల్ లో మొట్టమొదటిసారిగా అపాయింట్మెంట్ అయినప్పుడు నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ గా వెళ్ళమని ప్రభుత్వం పంపించడం జరిగింది. ఇలాంటి ఇబ్బంది లేకుండా గద్వాలలో రావడం జరిగింది ఇక్కడ ఎమ్మెల్యే గారు అన్ని విధాలుగా అండగా ఉండి ఏ ఇబ్బంది లేకుండా నర్సింగ్ కాలేజీ ఏర్పాట్లు ప్రభుత్వంతో మాట్లాడే తోపాటు ఇక్కడ ప్రస్తుతం తాత్కాలిక భవనంలో తరగతులను ప్రారంభించి మూడు అకాడమీకులను పూర్తి చేసుకోవడం జరిగింది. అన్నివేళలా ఎమ్మెల్యే అండగా ఉండి ప్రాంతంలో విద్యాభివృద్ధి చెందాలి ఏ చిన్న సమస్య వచ్చినా కర్నూలు కి హైదరాబాద్ కి వెళ్లే పరిస్థితి ఈ ప్రాంత ప్రజలకు రాకూడదని ఇక్కడ నర్సింగ్ కాలేజీ ఉండడం వల్ల ఈ ప్రాంతంలోని విద్యార్థులు వైద్యరంగంలో రాణించడానికి అవకాశం ఉంటుందని భవిష్యత్తులో వైద్య సేవలను అందించే విధంగా అవకాశం ఉంటుందని అన్ని విధాలుగా విద్య వైద్య అభివృద్ధి కోసం ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేయడం జరిగింది ఎన్నోసార్లు ఈ కళాశాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగింది అన్ని విధాలుగా అండగా ఉంటూ నర్సింగ్ కాలేజీ అభివృద్ధి తో పాటు భవిష్యత్తులో ఇక్కడ మెడికల్ కాలేజీ కూడా ఉండాలని పట్టు పట్టి కెసిఆర్ ని ఒప్పించి గద్వాలకు మెడికల్ కాలేజీ కూడా తీసుకురావడం జరిగిందా ఘనత ఎమ్మెల్యే దీని చెప్పారు.మీకు భవిష్యత్తులో ఏ చిన్న అవసరం వచ్చిన నాకు అన్నివేళలా సంప్రదించండి మీకు అన్ని విధాలుగా అండగా ఉంటూ ఇలాంటి ఇబ్బంది లేకుండా నీకు నా సూచనలు సలహాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. నర్సింగ్ కాలేజ్ లో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో మీ తల్లిదండ్రులకు మీ గ్రామానికి గద్వాల కి ,ఎమ్మెల్యే కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజీ నూతన ప్రిన్సిపల్, లెక్చరర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను శాంతియుతంగా నిర్వహించాలి... పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్..

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:





శాంతియుత వాతావరణం లో బక్రీద్ పండుగను నిర్వహించుకోవాలని పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ సూచించారు. ఈ నేపథ్యంలో శనివారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్లో హిందూ, ముస్లిం సోదరులతో సమావేశం నిర్వహించారు. పండుగ రోజు గోవధ నిషేధించబడిందని, హైకోర్టు ఆదేశాలను తప్పక పాటించాలని సూచించారు. గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరు చట్టాన్ని అతిక్రమించిన, అనుసరించకపోయినా వారిపై చట్టపరమైన చర్యలు విధిస్తామని ఎస్సై తెలిపారు. కనుక పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, దానం పల్లి నారా గౌడ్, సుభాష్ గౌడ్,శ్రావణ్, వసీం,అలీమ్,అహమద్, బాను గౌడ్, గంగారెడ్డి, రాజేందర్ గౌడ్ ఎండి, అమ్ము, మరియు ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది హిందూ ముస్లిం సోదరులు పాల్గొన్నారు..

## ప్రత్తిపాటి విజయం సాధించిన సందర్భంగా సాహస యాత్ర చేసి మొక్కులు చెల్లించిన టిడిపి శ్రేణులు...



అక్షర విజేత చిలకలూరిపేట

రాష్ట్రంలో ఉమ్మడి కూటమి భారీ విజయం సాధించినందుకు గాను, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి పదవి చేపట్టినందుకుగాను అలాగే చిలకలూరిపేట నియోజకవర్గ శాసన సభ్యులుగా ప్రత్తిపాటి పుల్లారావు గారు భారీ మెజార్టీతో విజయం సాధించినందుకు చిలకలూరిపేట నియోజకవర్గంలో గల కొండవీడు కోట అడ్డ మార్గం గుంటూరు హైవే ప్రక్కన గల చౌడవరం లోపల గుండా కొండల మధ్య గల పురాతన కాలంలో రాజులు ప్రయాణం చేసినటువంటి కొండల మధ్యగా రాళ్లు, రప్పలమీద కొండమీదకు నడుచుకుంటూ వెళ్లి 18వ వార్డు అధ్యక్ష, కార్యదర్శులు ఆరెకట్ల కోటేశ్వరావు, మేకనబోయిన సాంబశివరావు గార్ల ఆధ్వర్యంలో సాహస యాత్ర చేసి మొక్కులు చెల్లించుకోవడం జరిగింది....

కొండపై వేంచేసి ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారిని గత నాలుగు నెలల క్రితం దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం జరిపించి ప్రత్తిపాటి భారీ మెజార్టీతో గెలుపొందాలని మొక్కుకొని రావడం జరిగింది.....

కనుక ఇప్పుడు ఆ మొక్కును చెల్లించేందుకు తన మిత్ర బృందంతో వెళ్లి చెల్లించినందుకు చాలా సంతోషంగా ఉందని అలాగే ఉమ్మడి కూటమి మంచి విజయం సాధించినందుకు గాను అలాగే ముఖ్యమంత్రిగా చంద్రబాబు గారు మళ్లీ రావటం రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని అలాగే గతంలో నియోజకవర్గాన్ని బాగా అభివృద్ధి చేసింది మన ప్రతిపాటి పుల్లారావు గారేని తిరిగి మళ్లీ అలాంటి రోజులు వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు...

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎస్ సుభాని,జిల్లా పార్టీ కార్యదర్శి సయ్యద్ వహాబ్, మల్నేని రమేష్ బాబు, కొండా శ్రీను, కే చంద్రశేఖర్,మండవ వెంకట్రావు, సిరమా బుజ్జి, పరమేష్, %ా=% శ్రీను, వేల్పూరి చిరంజీవి, షేక్ ఖాదర్ వలీ, గజేంద్ర ఏడుకొండలు, అంజి, కొండేబోయిన వాసు,మాసిపల్లి శ్రీను, పవన్, బడేమియా తదితరులు పాల్గొన్నారు...

## కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్,సంగ్వాన్



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో.

కామారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా 2016 బ్యాచ్ కు చెందిన ఆశిష్ సంగ్వాన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ఇక్కడ పనిచేస్తున్న జితేష్ వి పాటిల్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా బదిలీ చేశారు. ప్రస్తుతం నిర్మల్ జిల్లా కలెక్టర్ పనిచేస్తున్న సంగ్వాన్ స్వస్థలం హర్యానా రాష్ట్రంలోని భివాని. అమెరికా లోని జార్జియా టెక్ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ లో మాస్టర్ డిగ్రీ చేసిన అనంతరం 2015 లో జరిగిన సివిల్ సర్వీసెస్ పరీక్షలో 12 వ రాంక్ సాధించారు. అక్టోబర్ 2023 నుండి నిర్మల్ కలెక్టర్ గా పనిచేస్తున్న సంగ్వాన్ ను కామారెడ్డి జిల్లా కలెక్టర్ గా నియమించారు. వీరి భార్య కూడా 2016 బ్యాచ్ కు చెందిన ఐ.ఏ.ఎస్. అధికారి క్రాంతి వల్లూరు. ప్రస్తుతం వీరు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా పనిచేస్తున్నారు. వీరికి ఒక పాప కలదు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNE HITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state . Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 ,